## గవర్నర్‌తో కజకిస్తాన్ రాయబారి భేటీ

**తెలంగాణ, కజకిస్తాన్ మధ్య కీలక ఒప్పందం**

హైదరాబాద్, సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): భారతదేశంలోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్ సెప్టెంబర్ 18, 19 తేదీలలో హైదరాబాద్‌కు అధికారిక పర్యటనకు వచ్చారు.

మిగతా1 2లో..


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం


## 2002, 2025 జాబితాను పరిగణలోకి తీసుకోండి

**ఓటరు జాబితా ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి**

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

హైదరాబాద్, సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): 2002, 2025 ఓటరు జాబితాల సరి పోల్చే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.

మిగతా 2లో..


ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 20 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 196 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృథా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం

**కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదు**

- ఎమ్మెల్యేల వ్యవహారంపై స్పీకర్‌దే తుది నిర్ణయం
- కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలకు కవిత బలి
- కాళేశ్వరంపై సిబిఐ విచారణలో కిషన్ రెడ్డి మోకాలడ్డు
- మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి వ్యాఖ్యలు
- సీఎంతో భేటీ అయిన న్యూజెర్సీ గవర్నర్



న్యూఢిల్లీ,సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేశారు. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక ఎన్నికలు జరపడం కష్టమని తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపైనా స్పందించారు . కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు కాదని స్పష్టం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత అంశంపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల జీతాల నుంచి రూ.5000లు ఆ పార్టీకే వెళ్తుందని అన్నారు. నిధులు సైతం బీఆర్ఎస్‌కే వెళ్తున్నాయని తెలిపారు.

మిగతా 2లో..

# పెట్టుబడులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం

- తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి
- భవిష్యత్తు తరాలకు అవకాశాలు సృష్టించండి
- హైదరాబాద్‌కు ఎక్కడలేని ఘన చరిత్ర
- 2027 నాటికి ఎలక్ట్రికల్ వాహనాలే ఎక్కువ
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు19(ప్రజాజ్యోతి): దేశంలోనే ఎక్కడా లేని ఘన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు

మిగతా 2లో..

# అస్తవ్యస్తమైన జనజీవనం

- హైదరాబాద్‌లో దంచి కొడుతున్న వాన
- వరదల బారిన అనేక ప్రాంతాలు
- మరో మూడు రోజులు ఇదే పరిస్థితి
- పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం
- నాలుగు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ



హైదరాబాద్, సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో కుండపోత వాన పడుతోంది. హయత్ నగర్ ఎల్బీ నగర్ ప్రాంతాల్లో పడుతున్న వానకు జనజీవనం అస్తవ్యస్తమైంది. ఏకదాటిగా అరగంట నుంచి జోరు వాన దంచి కొడుతోంది. హైదరాబాద్‌లో కుండపోత వర్షాలతో నగరంలోని అనేక ప్రాంతాలు వరదల బారినుండి తట్టుకోలేకపోయాయి. బల్కంపేట అండర్‌పాస్‌లో వరద నీటిలో చిక్కుకుని ఒకరు మృతి చెందగా, హబీబ్ నగర్‌లో మామా అల్లుళ్లు వరదనీటిలో కొట్టుకుపోయి మృతి చెందారు. ముషీరాబాద్‌లో మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. వర్షాల కారణంగా నగరంలో ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడి జనజీవనం స్తంభించిపోయింది. మురుగు కాలువలు నిండి ప్రమాదకర స్థితిలో ఉన్నాయి. ఈ వర్షాలతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వరద

మిగతా 12లో..



## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం?

### సీబీఐకి అప్పగించాలని ఆలోచన!

హైదరాబాద్, సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం

మిగతా 2లో..



## నియోజకవర్గ అభివృద్ధి కోసమే..

- కాంగ్రెస్‌లో చేరలేదు, కలిసి పనిచేస్తున్నా..
- రాజకీయాలను కేసీఆర్ భ్రష్టు పాటించారు
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హైదరాబాద్,సెప్టెంబరు19(ప్రజాజ్యోతి): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో ఒకరైన స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సంచలన కామెంట్స్ చేశారు.

మిగతా 12లో..

# ఆల్మట్టి ఎత్తు పెంచితే నోట్లో మన్నే

- తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతినడం ఖాయం
- కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాట్లాడని రేవంత్
- ఎమ్మెల్యేలను దొంగిలించడం నేరం కాదా?
- ఓట్ల చోరీ కంటే ఎమ్మెల్యేల చోరీ పెద్దది
- దమ్ముంటే వారితో రాజీనామాలు చేయించాలి
- రాహుల్ గాంధీది రెండు నాల్కల ధోరణి
- అరచేతిలో వైకుంఠం చూపించి..
- ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు
- మళ్లీ కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారు
- అభివృద్ధి అంటే బీఆర్ఎస్ పార్టీ
- మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచి తెలంగాణ రైతాంగానికి మరణ శాసనం రాస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో జల్సాలు చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు మండిపడ్డారు. ఆల్మట్టి డ్యాం ఎత్తును 519 అడుగుల నుంచి 524 అడుగులకు పెంచాలని మూడు రోజుల కిందట కర్ణాటక మంత్రిమండలి నిర్ణయం తీసుకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టుగా సిఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విరుచుకుపడ్డారు. కేవలం 100 టిఎంసీల కోసమే ఆల్మట్టి ఎత్తు పెంచడం లేదన్న కేటీఆర్, కృష్ణా జలాల్లోని తెలంగాణ హక్కును బొందపెట్టి ఉమ్మడి మహబూబ్ నగర్, నల్గొండ, రంగారెడ్డిలను ఎడారులుగా మార్చేందుకు కర్నాటక కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. అక్కడా కాంగ్రెస్సే, ఇక్కడా కాంగ్రెస్సే అయినా మాట్లాడే దమ్ము, తెలంగాణ రైతుల పొట్టగొడుతుంటే ఆపే ధైర్యం లేవా? అని రేవంత్‌ను నిలదీశారు. ఈ కుట్రపై ముఖ్యమంత్రి రేవంత్‌తో పాటు– కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం ఉండాలని, కర్ణాటక రాష్ట్ర ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని, ఇక్కడి రైతులను బలిస్తారా? అని ప్రశ్నించారు. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను వెంటనే అడ్డుకోకపోతే రైతులతో కలిసి మహోద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఎందుకు పనికిరాకుండా పోతుందని కేటీ–ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో..



## త్వరలో టూరిజం కాన్‌క్లేవ్

**పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యం**

**మంత్రి జూపల్లి వెల్లడి**

హైదరాబాద్, సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): తెలంగాణలో త్వరలోనే అత్యున్నత స్థాయి టూరిజం కాన్‌క్లేవ్ నిర్వహిస్తున్నట్లు– మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. పెట్టుబడులే లక్ష్యంగా ఈ టూరిజం కాన్‌క్లేవ్ ఏర్పాటు– చేస్తున్నామని వివరించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు టూరిజం శాఖ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిందని చెప్పుకొచ్చారు. శుక్రవారం ట్రావెల్,

మిగతా 12లో..

## షూటింగ్‌లో ఎన్టీఆర్‌కు స్వల్ప గాయం

హైదరాబాద్,సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): యంగ్ -టైగర్ ఎన్టిఆర్ గాయపడ్డారు. హైదరాబాద్‌లో ఓ యాడ్ షూటింగ్‌లో ఆయన కాలికి గాయమైంది. వెంటనే ప్రాథమిక చికిత్స అందించారు. అయితే అది చిన్న గాయమే అని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఎన్టిఆర్‌కు గాయమైందని తెలియగానే ఆయన త్వరగా కోలుకోవాలని అభిమానులు

మిగతా 12లో..

# సాయుధ పోరాట విరమణ ఆలోచనే లేదు!

## మావోయిస్టు నేత జగన్ కీలక ప్రకటన!!

### బహిరంగ ప్రకటనకు ఖండన

హైదరాబాద్,సెప్టెంబరు19(ప్రజాజ్యోతి): కామ్రేడ్ సోను పద్ధతిపై అధికారిక ప్రతినిధి జగన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు, ఇది పార్టీ ముఖ్య ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని అన్నారు. సోను అనుసరించిన పద్ధతి అర్థం కావటం లేదని తెలిపారు. ఒకవేళ ఎవరైనా ఉద్యమాన్ని విడిచిపెట్టాలని భావిస్తే పార్టీ కమిటీలో చర్చించి అనుమతి పొందవచ్చని చెప్పారు. తన అభిప్రాయాన్ని పార్టీ విభాగాలకు పంపించి ఉంటే జవాబులు దొరికేవి అన్నారు. అది చేయకుండా, ఈ విధంగా బహిరంగంగా ప్రకటిస్తే పార్టీ శ్రేణుల్లోనూ, విప్లవ శిబిరంలోనూ గందరగోళం తలెత్తుతుందని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టమే తప్ప ఉపయోగపడదని

మిగతా 12లో..



# తుమ్మిడిహట్టిపై హరీష్ అబద్ధాలు

## అంచనాలే వయకుండానే బడ్జెట్ లెక్కలా

### అతి తెలివితేటలు వద్దని ఉత్తమ్ ఎద్దేవా



హైదరాబాద్,సెప్టెంబరు19 (ప్రజాజ్యోతి): తుమ్మిడిహట్టి బ్యారేజ్, చేవెళ్ల–ప్రాణాహిత బ్యారేజ్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,. అయితే ఇప్పటి వరకు అంచనాలపై ఎలాంటి లెక్కలు సిద్ధం చేయలేదని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## అప్పుల ఊబినుంచి బయటపడేదెలా ?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించ లేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోదీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాలు ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయిస్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌ల దుబారాల వల్ల రాష్ట్రాలు దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉచిత పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బుతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోదీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్థితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

## ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం?

మొదటిపేజీ తరువాయి..

విచారించారు. అందులోభాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరో వైపు రూ. లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే రేవంత్ సర్కార్ సీబీఐకి అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

# పెట్టుబడులను సాదరంగా ఆహ్వానిస్తున్నాం



మొదటిపేజీ తరువాయి..

ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి. ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి . తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. 'రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సెప్టెంబర్ 30లోపు స్థానిక ఎన్నికలు అసాధ్యం



మొదటిపేజీ తరువాయి..

అసెంబ్లీ వేదికగా మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ తమకు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని, సమయం కేటాయించాలని కోరారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలకు సంబంధించిన పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో అంతర్గత కలహాలు ఉన్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తును కేంద్రం అడ్డుకుంటోందని ఆరోపించారు. కేసీఆర్, కేటీ-ఆర్, హరీష్ రావు, సంతోష్ రావు కలిసి ఒక ఆడపిల్ల (కవిత)పై దాడి చేయాలని చూస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఇది వారి కుటుంబ సమస్య అని, దీనికి తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. నేను ఎక్కడా కవితకు సపోర్ట్ చేయడం లేదు. ఇది వారి ఇంటి సమస్య. ఆస్తి తగాదాల వల్ల వారి కుటుంబ సమస్యలు బజారున పడ్డాయి. ప్రజలు కేసీఆర్ కుటుంబాన్ని తిరస్కరించారు. ఆ నలుగురిని తెలంగాణ ప్రజలు బహిష్కరించారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ దర్యాప్తు చేయిస్తామని గతంలో కిషన్ రెడ్డి చెప్పారని, కానీ ఇప్పుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని సీఎం రేవంత్ ప్రశ్నించారు. సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లో దర్యాప్తు జరుపుతామని కిషన్ రెడ్డి గతంలో చెప్పారు. కానీ ఇప్పటివరకు ఎందుకు మాట్లాడటం లేదు? కేటీఆర్ ఏం చెబితే కిషన్ రెడ్డి అది చేస్తారు. సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే అన్ని వివరాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ కేసు నుంచి సీబీఐ మొదటి నుంచి దర్యాప్తు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వ నివేదిక ఆధారంగా దర్యాప్తు చేస్తే అన్ని వివరాలు బయటకు వస్తాయి. కాళేశ్వరం సీబీఐ విచారణ జరపకుండా కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ మెట్రో రైలుపై మాట్లాడుతూ, ఎల్ అండ్ టి తీసుకునే నిర్ణయాలపై ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పారు. 'ఎల్ అండ్ టి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పని చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఎల్ అండ్ టితో ఒప్పందం కుదుర్చుకోవాలని చెబుతోంది. ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం బయటకు పోతుందని ఎక్కడ చెప్పలేదని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణకు తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి డ్రగ్స్‌ను కంట్రోల్ చేస్తున్నాం. మా ఈగల్ టీం గోవా వెళ్లి డ్రగ్స్‌తో సంబంధం ఉన్నవారిని పట్టుకుంది. హైదరాబాద్‌లో దొరికిన డ్రగ్స్ తయారీ కంపెనీ గత ప్రభుత్వంలోనే ఏర్పడింది. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో దొరికారని ఆరోపించారు. 2014-19 మధ్య టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క మహిళా మంత్రి కూడా లేరని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, చట్టసభల్లో, లోకల్ బాడీ ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. కండువాలు కప్పినంత మాత్రాన పార్టీ మారినట్లు- కాదు. హరీష్ రావే మాకు 37 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని అసెంబ్లీలో చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. రాష్ట్రానికి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం. ప్రస్తుతం 2 లక్షల మెట్రిక్ టన్నుల కొరత ఉంది. బీజేపీ, టీఆర్ఎస్ ఈ విషయంలో రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. నక్సలైట్లు- లొంగిపోవడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పాలసీలు తీసుకొచ్చాయని చెప్పారు. -టెర్రరిస్టులతో చర్చలు జరపడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నప్పుడు, నక్సలైట్లతో చర్చలు చెప్పడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. లోకేష్ నాకు తమ్ముడు లాంటివాడు అని కేటీఆర్ చెప్పారు. మరి తమ్ముడు లోకేష్ తండ్రిని జైల్లో పెట్టినప్పుడు కేటీఆర్ ఎక్కడ ఉన్నాడని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి తెలంగాణ ప్రాధాన్యత రంగాలను వివరించారు. రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి ప్రైవేటు- రంగం మద్దతు గురించి తెలిపారు. అభివృద్ధి కోసం 'తెలంగాణ రైజింగ్ 2047' రూపొందించుకున్నట్లు- చెప్పారు. హైదరాబాద్‌లో కోటి మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారు. నగరంలో ఆర్ఆర్ఆర్ కూడా నిర్మిస్తున్నాం. ప్రస్తుతం 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లకు విస్తరిస్తున్నాం. మెట్రోలో ప్రస్తుతం రోజుకు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. వచ్చే ఐదేళ్లలో ఆ సంఖ్యను 15 లక్షలకు పెంచాలనేదే మా లక్ష్యం. గుజరాత్‌లోని సబర్మతీ తీరంలా మూసీ తీరాన్ని అభివృద్ధి చేస్తాం. దీనికోసం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. కాలుష్య కారక పరిశ్రమలను హైదరాబాద్ వెలుపలకు తరలిస్తున్నాం. ఎలక్ట్రిక్ర్ వాహనాలను ప్రోత్సహిస్తున్నాం అన్నారు.

ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఫ్యూచర్‌సిటీని నిర్మిస్తున్నాం. విమానాశ్రయం నుంచి ఫ్యూచర్ సిటీకి కనెక్టివిటీ- ఏర్పాటు- చేస్తాం. హైదరాబాద్-బెంగళూరు మధ్య బుల్లెట్ రైలు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహిస్తాం. డ్రగ్స్ కట్టడిలో మా రాష్ట్ర పోలీసులు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉన్నారు. 2034 కల్లా ట్రిలియన్ డాలర్ల, 2047 కల్లా మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది మా లక్ష్యం. దేశ జీడీపీలో 10 శాతం తెలంగాణ నుంచే రావాలనేది మా ధ్యేయం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో న్యూజెర్సీ గవర్నర్ పిలిప్ డి.ముర్ఫీ ఢిల్లీలో శుక్రవారం భేటీ-అయ్యారు. విద్యా, గ్రీన్ ఎనర్జీ, ఎంటర్‌టైన్‌మెంట్, మౌలిక వసతులు , మూసీ రివర్ ఫ్రంట్ తదితర అంశాలపై ముఖ్యమంత్రి... న్యూజెర్సీ గవర్నర్ చర్చించారు. తెలంగాణ విజన్ 2047 సాధనలో తమ ప్రభుత్వం చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు. ఐటీ-, ఫార్మా రంగంలో తెలంగాణ రాష్ట్రం ప్రాధాన్యాన్ని సీఎం తెలియజేశారు. భేటీలో గవర్నర్ సతీమణితో పాటు- న్యూజెర్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఓట్ చోరీ కంటే ఎమ్మెల్యేల చోరీ పెద్ద నేరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడకపోవడం రాహుల్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని.. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయిస్తేనే ఓట్ చోరీపై మాట్లాడే నైతిక అర్హత ఉంటుందన్నారు. ఓట్ చోరీపై గొంతు చించుకుంటున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తెలంగాణలో తమ పార్టీ చేసిన ఎమ్మెల్యేల చోరీపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఓట్ల చోరీ ఒక నేరమైతే, ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలను దొంగిలించడం అంతకంటే పెద్ద నేరమని, అది ప్రజాస్వామ్యాన్ని పట్టపగలు ఖూనీ చేయడమేనని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి సిగ్గు,శరం ఉంటే బీఆర్ఎస్ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలని కేటీఆర్ సవాల్ విసిరారు. అప్పుడే ఆయనకు ఓట్ల చోరీ గురించి మాట్లాడే నైతిక అర్హత ఉంటుందని స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యం గురించి పాఠాలు చెప్పి, గల్లీలో అదే ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి వెన్నతో పెట్టిన విద్య అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతూ ఈవీఎంల ట్యాంపరింగ్, ఓట్ల దొంగతనం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న రాహుల్ గాంధీకి, తెలంగాణలో ఆయన పార్టీ చేస్తున్న ఎమ్మెల్యేల దొంగతనం కనిపించకపోవడం కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏలో ఉన్న ద్వంద్వ ప్రమాణాలకు , రాహుల్ గాంధీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం అని విమర్శించారు. బీఆర్ఎస్ సిద్ధాంతాలు కేసీఆర్ నాయకత్వాన్ని విశ్వసించి తెలంగాణ ప్రజలు గెలిపించిన పది మంది ఎమ్మెల్యేలను అధికార మదం, డబ్బును ఎరగా చూపించి కాంగ్రెస్ లో చేర్చుకోవడం అనైతికం, సిగ్గుమాలిన చర్య కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రజా తీర్పును కాలరాసి కాంగ్రెస్ చేసిన సిగ్గుమాలిన చర్య ఓట్లను దొంగిలించడం కంటే ఘోరమైన నేరం అన్నారు. ఓట్ చోరీ గురించి మాట్లాడే ముందు, తెలంగాణలో కాంగ్రెస్ చేసిన ఎమ్మెల్యేల చోరీపై సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజాతీర్పును అపహాస్యం చేసి సంతలో పశువుల్లా తెలంగాణ లో ఎమ్మెల్యేలను కొనుగోలు చేసిన తీరుపై భారత్ జోడో న్యాయ్ యాత్ర చేసిన రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలన్నారు కేటీఆర్. ఫిరాయింపులతో తెలంగాణ ప్రజలకు ఆయన ఏం సందేశం ఇస్తున్నారో చెప్పాలన్నారు. దమ్ము, ధైర్యం ఉంటే, పార్టీ మారిన ఎమ్మెల్యేలందరితో రాజీనామా చేయించి, ఉప ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. ఎవరి బలం ఏంటో ప్రజాక్షేత్రంలో తేల్చుకుందామన్నారు. పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించకుండా రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు అనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపు రాజకీయాలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, సరైన సమయంలో ఆ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని కేటీఆర్ హెచ్చరించారు.

# ఆల్మట్టి ఎత్తు పెంచితే నోట్లో మన్నే

మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ హయాంలో 90 శాతం పనులు పూర్తైన పాలమూరు రంగారెడ్డి పథకం నిర్వీర్యం అవుతుంటే పాలమూరు బిడ్డగా చెప్పుకునే రేవంత్ చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. ఇంతేకాదు కర్నాటక నుంచి కృష్ణా నీళ్లు రాకపోతే జూరాలే నిండదన్న కేటీఆర్, రేవంత్ మొదలుపెట్టిన నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం కూడా పడావు పడుతుందన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంపు ఖర్చుతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన అవినీతి ఆరోపణలను కేటీ-ఆర్ తిప్పికొట్టారు. కేవలం ఐదు అడుగుల ఎత్తు పెంచేందుకు అవసరమైన భూసేకరణ కోసమే 70 వేల కోట్లు- ఖర్చు చేయడంతో పాటు- లక్షా 30 వేల ఎకరాలను భూమిని సేకరిస్తున్నామని కర్ణాటక ప్రభుత్వం చెపుతుందన్నారు. మరి 5 అడుగుల భూసేకరణకే అంత ఖర్చయితే, 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంపింగ్ స్టేషన్లు, 203 కిలోమీటర్ల టన్నెల్స్, 1700 కిలోమీటర్ల కాలువలు.. 40 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే కాళేశ్వరం ప్రాజెక్టుకు 93 వేల కోట్ల ఖర్చు చేయడంలో తప్పేం ఉందన్నారు. సమైక్య రాష్ట్రంలో ఆరు దశాబ్దాల పాటు- జరిగిన అన్యాయాన్ని సరిచేసిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ జీవధార అని కేటీ-ఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ కు కల్పతరువు, కామధేనువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని కాంగ్రెస్ నేతలు చేసింది చిల్లర,దొల్ల, దుర్మార్గ ప్రచారమే అన్న సత్యాన్ని తెలంగాణ ప్రజలు ఇప్పటి-కై-నా తెలుసుకోవాలని కేటీ-ఆర్ విజ్ఞప్తి చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంపు అంశం సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని కేటీ-ఆర్ గుర్తుచేశారు. 2013లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్- 2 ఇచ్చిన అనుమతిపై సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసిందన్నారు. . ఎత్తు పెంపుతో మన రైతాంగ హక్కులు దెబ్బతింటాయని వాదించి స్టే తెచ్చిందని తెలిపారు. 2014లో తెలంగాణ ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ పోరాటాన్ని కొనసాగించి సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసి ఆ స్టే కొనసాగేలా చేశారని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉండగానే కర్ణాటక సర్కారు ఇంత దుర్మార్గమైన నిర్ణయం తీసుకుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని కేటీ-ఆర్ నిలదీశారు.

కర్ణాటక ప్రభుత్వ నిర్ణయంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ వెంటనే స్పందించి సుప్రీంకోర్టుకు వెళ్తామని ప్రకటించారని, కానీ రేవంత్ మాత్రం ఇంకా మొద్దు నిద్ర వీడలేదని కేటీ-ఆర్ విమర్శించారు. మహారాష్ట్ర మద్దతు కూడగట్టు-కుని సుప్రీంలో పోరాడాల్సిన బాధ్యత తెలంగాణ ముఖ్యమంత్రిపై ఉందన్న కేటీ-ఆర్, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం కేసీఆర్ పక్క రాష్ట్రాల సిఎంలతో స్వయంగా మాట్లాడి, అభ్యంతరాలను తొలగించి ప్రాజెక్టును పూర్తిచేశారని చెప్పారు. అయితే తెలంగాణ ప్రయోజనాలను కాపాడాలన్న చిత్తశుద్ధి రేవంత్ కు లేకపోవడం ఇక్కడి ప్రజల దురదృష్టం అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును బలిపెట్టి గోదావరి జలాలను ఏపీకి ధారాధత్తం చేస్తున్న ఇప్పుడు కృష్ణా జలాలను కర్ణాటకకు దోచిపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలోని రెండు జీవనదులపై తెలంగాణ రైతుల హక్కులను కాలరాస్తున్న ఈ దుర్మార్గ జలదోపిడీకి వ్యతిరేకంగా న్యాయపోరాటం చేయడంతో పాటు- రైతులతో కలిసి బీఆర్ఎస్ మహోద్యమాన్ని నిర్మిస్తుందని స్పష్టం చేశారు. అరచేతిలో వైకుంఠం చూపించి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ ఎర్రగడ్డ డివిజన్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాదులో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న లక్ష మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారన్నారు. లక్ష మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించింది నిజం కాదా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఒక్కో నియోజకవర్గానికి మూడు వేల ఇండ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. పక్క బస్తీలోకి వచ్చిన బుల్డోజర్ కచ్చితంగా రేపు మీ ఇంటి ముందు కూడా వస్తుందని పేర్కొన్నారు. పేదవాడి కడుపు కొడుతున్న ఈ ప్రభుత్వానికి కచ్చితంగా బుద్ధి చెప్పాలి అని కేటీఆర్ సూచించారు.

## గవర్నర్‌తో కజకిస్తాన్ రాయబారి భేటీ

మొదటిపేజీ తరువాయి..

వాణిజ్యం, పెట్టుబడి, ఆరోగ్య సంరక్షణ, విద్య, పునరుత్పాదక ఇంధనం, కనెక్టివిటీ రంగాలలో కజకిస్తాన్ రిపబ్లిక్-తెలంగాణ రాష్ట్రం మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.తన పర్యటన సందర్భంగా, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను రాజ్ భవన్‌లో ఆయన కలుసుకున్నారు. ఈ సమావేశంలో, తెలంగాణ-కజకిస్తాన్ మధ్య వాణిజ్యం, పెట్టుబడులలో జరుగుతున్న పరిణామాలను గవర్నర్ వివరించారు. కీలక రంగాలలో సహకారం కోసం ఉన్న అపారమైన అవకాశాలను ఆయన వివరించారు. అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని కజకిస్తాన్ రిపబ్లిక్ గౌరవ కాన్సులేట్‌ను ఆయన సందర్శించారు. నగరంలోని ప్రముఖ సంస్థలు, కార్పొరేషన్ల ప్రతినిధులతో ఉన్నత స్థాయి సమావేశాలను నిర్వహించారు.

ప్రయోగశాలలు %-% ఔషధ సహకారాన్ని పెంపొందించడానికి కజకిస్తాన్‌లో యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రిడియంట్స్ (%ఖూా×%) తయారీ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడంపై చర్చలు జరిపారు. హైదరాబాద్‌ను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కేంద్రంగా గుర్తించడం, అపోలో హాస్పిటల్స్, %ఖ×మీ% హాస్పిటల్స్, నెఫ్రోప్లస్ ప్రతినిధులతో రాయబారి కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు. వైద్య విద్య, చికిత్స, ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవలలో భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లడంలో కజకిస్తాన్ ఆసక్తిగా ఉందని తెలిపారు. ప్రాజెక్ట్స్ ద్వారా %దీ=% గ్రీన్స్‌ను కూడా సందర్శించారు. అక్కడ స్థిరమైన లగ్జరీ గృహాల అభివృద్ధితో ఆయన బాగా ఆకట్టుకున్నారు. కజకిస్తాన్‌లో ఇటువంటి నమూనాలను ప్రతిబింబించడంలో ఆయన ఆసక్తిని వ్యక్తం చేశారు. దేశంలో ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ ప్రాజెక్టుల అభివృద్ధి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా, చార్మినార్, మక్కా మసీదు, చౌమొహల్లా ప్యాలెస్‌తో సహా హైదరాబాద్‌లోని అనేక ఐకానిక్ ల్యాండ్‌మార్క్‌లను ఆయన సందర్శించారు, తెలంగాణ గొప్ప వారసత్వం, సంప్రదాయాలను ఎంతగానో ఆకట్టుకున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో ఒక ప్రత్యేక సందర్భం ఏమిటంటే, భారతదేశంలోని కజకిస్తాన్ గౌరవ రాయబారి అజామత్ యెస్కారయేవ్, హైదరాబాద్‌లోని కజకిస్తాన్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్‌లను %+వీ=% హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ఘనంగా సత్కరించింది. తన పర్యటనను ముగించిన ఆయన, హైదరాబాద్‌లో తనకు లభించిన ఆత్మీయ ఆతిథ్యానికి ఆయన తన కృతజ్ఞతను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుదిరిన ఒప్పందాలు విజయవంతమైన ఫలితాల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. బహుళ రంగాలలో తెలంగాణతో సహకారాన్ని పెంపొందించడంలో కజకిస్తాన్ బలమైన ఆసక్తిని పునరుద్ఘాటించారు. ఈ సంబంధాలను మరింత ఏకీకృతం చేయడానికి, విస్తరించడానికి త్వరలో హైదరాబాద్‌కు తిరిగి రావాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## 2002, 2025 జాబితాను పరిగణలోకి తీసుకోండి

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. 2002, 2025 ఓటరు జాబితాల సరిపోల్చే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాల మధ్య విశ్లేషణ, మ్యాచింగ్, బ్యాచింగ్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ల జాబితా పరిశీలనను వ్యవస్థీకృతంగా నిర్వహించేందుకు 4 కేటగిరీలుగా విభజించి తదనగుణంగా నిర్దేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేటగిరీ ఎ-లో 2002, 2025 రెండింటి జాబితా లోనూ ఒకే వ్యక్తి పేరు ఉన్నట్లయితే ఏ విధమైన డాక్యుమెంట్ అవసరం లేదని, ఈ చర్య స్పష్టంగా సరి పోలిన కేటగిరీగా పరిగణిస్తామని తెలిపారు.


తెలంగాణ ప్రభుత్వము
రెవిన్యూ (భూసేకరణ) శాఖ

**ఫారం -7**

(చట్టం 30/2013లోని సెక్షన్ 19(1)లోని సబ్ రూల్ (1) రూల్ 25 ప్రకారం)
కలెక్టరు/సంయుక్త కలెక్టర్/ ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ)/
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ)

**రూఢీ ప్రకటన**

గెజిట్ నెం.73/2025 తేది:15-09-2025
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.జి4/1108/2025 తేది:10-09-2025
ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.ఎ/21/2025 తేది:10-09-2025

తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్టపరిచిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం తుక్కాపూర్ గ్రామములో విస్తీర్ణము ఎ.0-07 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం బునాది గాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ చూపిన భూమి అవసరమై యున్నదని నిర్ణయించినారు.

కావున యాదాద్రి-భువనగిరి జిల్లాలో ఆత్మకూర్ (ఎం) మండలం తుక్కాపూర్ గ్రామములో విస్తీర్ణం ఎ.0-07 1/2 గుంటల భూమి ప్రయోజనార్థం బునాది గాని కాలువ నిర్మాణములో భాగముగా దిగువ భూమి అవసరమైనందున ఈ క్రింది చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రకటన (డిక్లరేషన్) జారీచేయనైనది.

షెడ్యూలు

జిల్లా:యాదాద్రి భువనగిరి మండలం: ఆత్మకూరు (యం)
గ్రామం: తుక్కాపూర్

| సర్వే నెం./ భూమి స్వభావం విస్తీర్ణం (ఎ.గుం) | పట్టాదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | అనుభవదారు పేరు మరియు తండ్రి/ భర్త పేరు | విస్తీర్ణం (ఎ.గుం) | చెట్లు/ కట్టడములు |
|---|---|---|---|---|
| 254 ఖుష్కి/పట్టా 0.07 1/2 | ఓర్సు నర్సింహా తండ్రి ఎల్లయ్య | ఓర్సు నర్సింహా తండ్రి ఎల్లయ్య | 0.03 1/2 | - |
| | వనం నర్సింహా తండ్రి పెరుమాళ్లు | వనం నర్సింహా తండ్రి పెరుమాళ్లు | 0.04 | బావి |
| | | మొత్తము: | 0.07 1/2 | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వలన నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క నమూనా ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), యాదాద్రి-భువనగిరి జిల్లా నందు కార్యాలయపు పనివేళల నందు చూసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/- జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR RO.No.616/LA/PP/Advt/Pub/2025-26

## మైనింగ్ మాఫియాతో మాయమైపోతున్న జిల్లా సహజ సంపద

### జిల్లాలో జోరుగా మైనింగ్ మాఫియా?




**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** జిల్లాలో గల సహజ సంపదను మైనింగ్ మాఫియా పెద్ద మొత్తంలో మైనింగ్ నిర్వహిస్తూ కోట్లు రూపాయల మైనింగ్ నిర్వహిస్తూ దోచుకుని దోపిడీ చేసి దాచి పెట్టుకుంటున్న స్థానిక జిల్లా అధికారుల్లో చలనం లేకపోవడం సహజ సంపదను అప్పనంగా దోచేసుకుంటుంటే మైనింగ్ అధికారులు మచ్చుకైనా పర్యవేక్షణ కనిపించని వైన్యం ఇక్కడి స్థానిక అధికారులకు సహజ సంపదను దోచుకోవడం దొచిపెట్టడం దాచుకోవడం తప్ప ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే ఆలోచన కనిపించని దౌర్భాగ్య స్థితిలో జిల్లా అధికారులు ఉన్నారంటే ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదంటున్న స్థానిక ప్రజలు ఇక జిల్లా అభివృద్ధి మాట కాగితాలకే పరిమితమైన జిల్లాలో పల్లెటూర్లకు పోవాలంటే సరైన రహదారులు లేక అవస్థలు పడుతున్న పల్లెల్లో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రజలను పట్టించుకోకుండా అధికారులు ఎక్కడెక్కడ సహజ సంపదను దోచుకోవడం దోచుపెట్టడం వీటిపైనే దృష్టి సారించారా అన్న సందేహం కలగక మానట్లేదు అంటున్న స్థానికులు తక్షణమే ప్రభుత్వం కొమరం భీమ్ జిల్లాలో పెద్ద మొత్తంలో అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న వారిపై తక్షణమే చర్యలు చేపడుతూ ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విధంగా అధికారుల్లో మార్పు వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అక్రమ మైనింగ్‌కు సహకరిస్తున్న జిల్లా అధికారులపై చర్యలు చేపట్టి జిల్లా అభివృద్ధికి దోహదపడాల్సిన అవసరం ఉందంటున్నా స్థానికులు.

## విద్యార్థుల్లో నైపుణ్యాలను మెరుగుపర్చాలి

**– ఉత్తమ ఫలితాలకు కార్యచరణ – ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి**






**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :** అన్ని తరగతుల విద్యార్థుల్లో విషయాలవారిగా నైపుణ్యాలను మెరగుపరిచే దిశగా బోధనాభ్యసన జరగాలని ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి అన్నారు. మామడ మండలం పరిమండల్ ,లక్ష్మణచాంద మండలం వద్యాల్ ఉన్నతపాఠశాలలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు.పాఠశాలలో విద్యార్థుల ప్రగతికి అమలు చేస్తున్న పలు అంశాలను పరిశీలించారు.ఉపాధ్యాయులు వార్షిక ,పిరియడ్ ప్రణాళిక ప్రకారం బోధనను కొనసాగించాలన్నారు. ఆయా తరగతులకు అందజేసిన వర్క్ బుక్ లను విద్యార్థులతో పూర్తి చేయించి మూల్యాంకనం చేయాలన్నారు. గ్రంథాలయ తరగతుల సమయసారిణి అమలు ,నిర్వహణ పారదర్శకంగా జరగాలని సూచించారు.పోషకుల సమావేశం క్రమం తప్పకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పదవతరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.వెనకబడిన విద్యార్థుల ప్రగతికి ప్రత్యేక తరగతులను నిర్వహించాలన్నారు. ఖాన్ అకాడమీ ఆన్ లైన్ అభ్యసనంపై అవగాహన కలిగివుండి అమలు జరిగేలా చూడాలని వివరించారు. ఆయన వెంట మండల విద్యాధికారి అశోక్ వర్మ , పరీక్షల విభాగం సహాయకార్యదర్శి భానుమూర్తి తదితరులు వున్నారు.

## ప్రభుత్వ పథకాలను క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలి

**– రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన క్రైస్తవ మైనారిటీలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో క్రైస్తవ మైనారిటీల సమస్యలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమక్షంలో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని క్రైస్తవులు అభివృద్ధి సాధించాలని అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో చర్చి నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం, క్రైస్తవుల కుల, వివాహ ధ్రువీకరణ పత్రాల మంజూరు, సమాధుల కోసం స్థలాల కేటాయింపు తదితర అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రైస్తవ మైనారిటీల సమస్యల పరిష్కారానికి తగిన సిఫారసులు ప్రభుత్వానికి పంపుతామని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రైస్తవ మైనార్టీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన క్రైస్తవులకు ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత శాఖాధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. చర్చి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అనుమతుల విషయంలో అవసరమైన చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతకు ముందు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, పాస్టర్లు తమ సమస్యలను కమిషన్ చైర్మన్ కు వివరించారు. అనంతరం కలెక్టర్, చైర్మన్ ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, అసోసియేట్ పాస్టర్లు, జిల్లా స్థాయి క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు టీజీస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ అరెస్ట్ అప్రజాస్వామీకం

**– తాళ్ల రాంపూర్ వెళ్లకుండా రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తులను పోలీస్ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం**
**– కేసరి ఆంజనేయులు గౌడ్ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్**



**వాంకిడి,సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి) :** గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఈరోజు ఉదయం 5, గంటల నుండి నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యనగర్ లోని నివాసంలో అమరవేణి నర్సాగౌడ్ తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, మోకుదెబ్బ జాతీయ అధ్యక్షులు గారిని నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తాళ్ళరాంపూర్ గ్రామంలో వీడీసీ గుండాల దాడిని ఖండిస్తూ నిరసన తెలియ జేస్తున్నందుకు అక్కడికి వెళ్లకుండా అడ్డుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా గౌడ కులస్తులను అక్రమంగా అరెస్టు చేశారు. నిర్మల్‌లో అమరవేణి నర్సాగౌడ్ , పొన్నం నారాయణ గౌడ్ లను అరెస్టు చేసి నిర్మల్ టౌన్‌కు తరలించారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా వందలాది మంది మోకుదెబ్బ నాయకులను, అక్రమంగా అరేస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లలో నిర్బంధించారు అరెస్టు చేసి నిర్భందించడాన్ని తెలంగాణ గౌడసంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ, మోకుదెబ్బ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు తాళ్ళ రాంపూర్ గ్రామంలో తాటి, ఈత చెట్లను గీసుకొని కల్లు అమ్ముకున్నందుకు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఇవ్వకుంటే సాంఘిక, కుల భహిస్కరణలు చేయడం అన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలప్రజలను వేదించడం మాట వినని వాళ్ళపై బౌతిక దాడులు చేయడం, ఆఖరికి ప్రభుత్వం ఉద్యోగులైన పోలీస్, అబ్కారి శాఖల వారిపై, ఆఖరికి ప్రెస్ మీడియా ప్రతినిధులపై బౌతిక దాడులు చేసి చట్టాన్ని చేతిలోనికి తీసుకుంటున్న వీడీసీ వారిని వారి వెనుక ఉన్న వారిపై నాన్ బేలెబుల్ క్రిమినల్ కేసులను పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం లేని యెడల తాళ్ళ రాంపూర్ విడిసీ పై చర్యలు తీసుకునే వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను కల్పుకొని ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ కార్యక్రమానికి శ్రీకారం!







**మంచిర్యాల రూరల్ సెప్టెంబర్19 (ప్రజాజ్యోతి) :** స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబము అనే కార్యక్రమం నిర్మాణంలో భాగంగా పాత మంచిర్యాల్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య నిపుణులు డా.కీర్తి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరితో ప్రమాణం చేయించారు. స్త్రీల ఆరోగ్యము శ్రేయస్సు ఒక బలమైన శక్తివంతమైన కుటుంబాన్ని నడిపిస్తుందని తెలుపుతూ కుటుంబం బాగుపడాలంటే స్త్రీలు,యువత క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా ఆసుపత్రులలో చెకప్ చేయించుకోవాలని తెలిపారు.అధిక పోషకారాన్ని శరీర దారుఢ్యతను కాపాడుతూ సమతుల్య ఆహారము, టీకాలు, మానసిక ఉల్లాసం, పరిశుభ్రత శారీరక బలము కలిగి ఉండాలని పేర్కొన్నారు.

ప్రస్తుత జీవన గమనంలో స్త్రీలను ప్రోత్సహిస్తూ మనోధైర్యాన్ని అందిస్తూ శక్తివంతంగా జీవితం సాగడానికి సమాజం కృషి చేయాలని డా.కీర్తి తెలిపారు.నేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో 150మంది పైగా స్త్రీలకు పరీక్షలు నిర్వహిస్తూ, అసంక్రమణ వ్యాధులు క్యాన్సర్, మధుమేహము, బి.పి లను కంట్రోల్ లో ఉంచుకోవాలని, వారి జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని వ్యాయామం యోగా,కాలినడక ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.శివప్రతాప్, డా.స్నేహిత, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌కు దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సీఎండీగా అవార్డు

**ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ వారి ద్వారా పురస్కారం ప్రదానం**








**మంచిర్యాల, 19, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** సింగరేణి సంస్థను అభివృద్ధి పథంలో నడుపుతూ, గత ఏడాది అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో పాటు వివిధ వ్యాపార విస్తరణ చర్యలతో సంస్థకు గట్టి ఆర్థిక పునాదులు వేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. దక్షిణ భారతదేశంలో అత్యుత్తమ సంస్థల నాయకుల కేటగిరీలో అత్యుత్తమ సీఎండీగా గుర్తిస్తూ ప్రతిష్టాత్మక ఏసియా పసిఫిక్ హెచ్ఆర్ఎం కాంగ్రెస్ ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏసియా పసిఫిక్ హెచ్ ఆర్ ఎం కాంగ్రెస్ బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సులో ఈ అవార్డును ఆయన స్వీకరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఈస్టర్న్ ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ ఇన్ మేనేజ్మెంట్ (కోల్కతా) చైర్మన్ , డైరెక్టర్ ప్రొఫెసర్ ఆర్.పి.బెనర్జీ, అడ్వాంటెజ్ గ్రూప్ వ్యవస్థాపకురాలు స్మితి భట్ దియోరా తదితరులు పాల్గొన్నారు. సింగరేణి సీఎండీ .ఎన్.బలరామ్ సంస్థ ఆర్థిక వ్యవహారాలలో ఫైనాన్షియల్ ఇంజినీరింగ్ ప్రక్రియ చేపట్టి సంస్థకు బలమైన ఆర్థిక పునాది వేశారు. ముఖ్యంగా సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రమైన ఒడిశాలో నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించడంలో కీలకపాత్ర పోషించారు. వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా కీలక ఖనిజ రంగంలోకి ప్రవేశించడం కోసం రెండు ఏజెన్సీలను ఏర్పాటు చేసుకొని అధ్యయనం జరుపుతున్నారు. కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కూడా దక్కించుకోవడం విశేషం. రాజస్థాన్ లో సోలార్, థర్మల్ ప్లాంట్ల ఏర్పాటుకు ఒప్పందం చేసుకోవడంలో ప్రత్యేక చొరవ చూపారు. ముఖ్యంగా కార్మిక సంక్షేమ కార్యక్రమాలు, సమీప గ్రామాల్లో సామాజిక బాధ్యత కార్యక్రమాలు పెద్ద ఎత్తున అమలు చేయడాన్ని నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. అదే సమయంలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కార్మికులందరికీ కోటి రూపాయల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సంస్థ వ్యాపార విస్తరణలోనే కాకుండా పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్వయంగా 20 వేలకు పైగా మొక్కలు నాటడాన్ని కొనియాడారు. గత ఏడాది కాలంగా చేపట్టిన విస్తృత అభివృద్ధి, సంక్షేమ, సీఎస్ఆర్ కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ అవార్డు బహూకరించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. తనకు ప్రతిష్టాత్మక అవార్డు రావడంపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ హర్షం వ్యక్తం చేశారు .ఇది సింగరేణి కార్మికులు, అధికారుల సమష్టి కృషికి దక్కిన గుర్తింపు అని, రానున్న రోజుల్లో సింగరేణిని విశ్వవ్యాప్తం చేయడానికి ప్రతీ ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.

## యాజమాన్యం లాభాల వాటా వెంటనే ప్రకటించి 35 శాతం లాభాలవాట చెల్లించాలి

**– శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని ముట్టడించిన గుర్తింపు సంఘం ఏఐటియుసి**
**– కదం తొక్కిన కార్మేడ్లు**






**మంచిర్యాల, 19, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** యాజమాన్యం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 2024 –25 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి 35 శాతం లాభాల వాటా ఇవ్వాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున కార్మికులు కార్యాలయాన్ని ముట్టడించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ప్రతి సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించి కార్మికులకు ఇచ్చే లాభాల వాటాను దసరా పండుగ సమీపిస్తున్న నేటికీ ప్రకటించకపోవడంలో ఆంతర్యం ఏముందని, బోర్డ్ సమావేశం జరిగి నెల రోజుల కాలం పూర్తయిన ఎందుకు వాస్తవ లాభాలను ప్రకటించడం లేదని యాజమాన్యాన్ని ప్రశ్నించారు .. గతంలో జరిగిన గుర్తింపు కార్మిక సంఘం తో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో యాజమాన్యం అంగీకరించిన అంశాలపై సర్కులర్లు నేటి వరకు జారీ చేయడం లేదని, దీనికి నిరసనగా ఈనెల 12వ తేదీన జరగాల్సిన స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించామన్నారు. గత 6,7 నెలల నుంచి మెడికల్ బోర్డును కూడా నిర్వహించడం లేదని వెంటనే మెడికల్ బోర్డును ప్రతినెల నిర్వహించాలని కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం వెంటనే లాభాలను ప్రకటించి లాభాల్లో 35 శాతం కార్మికులకు చెల్లించాలని, గత సమావేశాల్లో యాజమాన్యం అంగీకరించిన అంశాలపై సర్కులర్లను విడుదల చేయాలని, లేని పక్షంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అవసరమైతే నోటీసు ఇచ్చి సమ్మెకైనా వెనకాడ బొమని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, మైనింగ్ స్టాఫ్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి వంగ రాజేశ్వరరావు, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు సంపత్, ప్రసాద్ రెడ్డి, బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, ట్రేడామెన్స్ నాయకుడు సురేష్, ఫిట్ కార్యదర్శిలు దాడి రాజయ్య, మురళి చౌదరి, గునిగంటి నరసింగరావు, ఆకుల లక్ష్మణ్, మారుపెల్లి సారయ్య, మోతే లచ్చన్న, నవీన్ రెడ్డి ,అగు శ్రీకాంత్ సంఘం సదానందం, నాగేశ్వరరావు, ఆడపు మల్లికార్జున్, సత్యనారాయణ, కుమారస్వామి, ఎడ్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కామాటి కుటుంబానికి ఆర్థిక సహాయం

**– మానవతా దృక్పథంతో తక్షణ ఆర్థిక సహాయం చేసిన మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు**



**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని ఉమ్మడి ఖిరిడీ గ్రామపంచాయతీలో కమాటిగా పనిచేసిన పోశం కుటుంబానికి మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సెండే వాసు, మండల మాజీ వైస్ ఎంపిపి రాజ్ కుమార్ ఆర్థిక సహాయం,ఒక బియ్యం బస్తాను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఉమ్మడి ఖిరిడీ గ్రామపంచాయతీ ఉన్నప్పుడు ఏండ్లుగా ఆయన చేసిన సేవలు గ్రామపంచాయతీ ప్రజల్లో నిలచయన్నారు. ఆయన తీరని లోటు బాధకరమన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటాం అని బాధిత కుటుంబానికి బరోసాన్ని కల్పించారు.ఆర్థిక సహాయానికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలియజేశారు. ఖిరిడీ గ్రామంలో నిరంతరం తన జీవితం మొత్తం స్వేచ్ఛ భారత్ రూపంలో ఇగూరపు పోశం (కామటి)గా గ్రామపంచాయతీ నిధులు నిర్వర్తిస్తూ నిన్న సాయంత్రం 6 గంటలకు తుది శ్వాస విడిచారన్నారు. ఇట్టి విషయాన్ని గమనించి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సెండే వాసు మరియు తన సోదరుడు సెండే రాజ్ కుమార్ తాజా మాజీ వాంకిడి వైస్ ఎంపీపీ వారి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం కట్ట, ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి భరోసాగా నిలిచారు. వారికి కుల సంఘాల నాయకులు వారు అభినందించారు.

## మహిళల ఆరోగ్యం కోసమే స్వస్థ నారి స్వశక్తి పరివార అభియాన్



**జన్నారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** మహిళల ఆరోగ్యమే లక్ష్యం గా కేంద్రం స్వస్థ నారి స్వశక్తి పరివార అభియాన్ పథకానికి శ్రీకారం చుట్టిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ,డాక్టర్ లక్ష్మీ లు అన్నారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఉమాశ్రీ ల్,డాక్టర్ లక్ష్మీ ల ఆదేశాల మేరకు ప్రభుత్వ వైద్య సిబ్బంది మండలంలోని మురిమడుగు గ్రామ మహిళలకు రక్తహీనత, బిపి,షుగర్,క్యాన్సర్ వంటి వ్యాధులు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేసి,తగిన వైద్య సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాదేవి, హెల్త్ అసిస్టెంట్లు టేకుమట్ల పోచయ్య, జి సులోచన ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## సాయిని ప్రసాద్‌ను అభినందించిన కేటీఆర్, జాన్సన్ నాయక్



**జన్నారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** గ్రూప్1 ఉద్యోగ నియామకాల్లో భాగంగా జరి గిన అవకతవకలపై నిరుద్యోగుల పక్షాన పోరాడి అరెస్టు అయిన ఉస్మా నియా యూనివర్సిటీ విద్యార్థి జన్నారం మండలానికి చెందిన సాయిని ప్రసాద్ నేతను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా జాన్సన్నాయక్ లు అభినందించారు. గ్రూప్–1 ఉద్యోగాల అవకతవకలపై నిరుద్యోగులు, విద్యార్థులు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశానికి వెళ్తుండగా అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అన్యాయమన్నారు. అన్యాయాలను ఎదిరించే యువకులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ చెప్పి నట్లు తెలిపారు.

## అంబులెన్సు తనిఖీ



**జన్నారం,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రంలోని అంబులెన్సును శుక్రవారం రోజున హైదరాబాద్ ప్రధాన కార్యాలయ అధికారి కిషోర్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సామ్రాట్, జిల్లా కోఆర్డినేటర్ సంపత్‌లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్సులోని పరికరాల పానీతిరును రికార్డులను పరిశీలించి తగు సూచనలు, సలహాలు చేశారు. సకాలంలో స్పందిస్తున్న 108, 102 సిబ్బందిని అభినదించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఎం.టి జాడి రమేష్, %జు% కిషన్.మునీందర్ గౌడ్, పైలట్ %ఖ%. గంగాధర్, %ఖఈ% రఫీక్. మహేందర్. మరియు %చ% రవికుమార్ లు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్యులకు సహకారాం అందించాలి

**– కార్పొరేషన్ చైర్మన్ కల్వల సుజాత గుప్తాను కలిసిన ఎమ్మెల్యే బొజ్జపటేల్**




**ఖానాపూర్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ శాసన సభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ శుక్రవారం హైదరాబాదులోని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ భవన్లో చైర్మన్ కలువల సుజాతగుప్తాను మర్యాదపూర్వకంగా కలిసి ఆర్యవైశ్యులకు సహకారం అందించాలని కోరారు ఈ సందర్భంగా చైర్మన్ సుజాత గుప్త ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం ఇచ్చి మొదటిసారి తన ఛాంబర్‌కు విచ్చేసినందుకు సన్మానించారు ఖానాపూర్ నియోజకవర్గంలో గల ఆర్యవైశ్య సామాజిక వర్గాలకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహకారాలు అందించాలని కార్పొరేషన్ చైర్మన్ కల్వల సుజాత గుప్తను బొజ్జు పటేల్ కోరాననితను సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

– బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో చేరిక





**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 19:** కాంగ్రెస్ నాయకులు భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరిక జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గం మండలాల కాంగ్రెస్ నాయకులు గద్వాల బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ధరూర్,మల్దకల్,కేటి దొడ్డి మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,సింగిల్ విండో డైరెక్టర్లును బిఆర్ఎస్ పార్టీలో కి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలన్నీ కూడా తుంగలో కలిసిపోయాయి అందుకని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కేసీఆర్ గత పది ఏళ్ల పరిపాలనలో రైతులకు అందరికీ న్యాయంగా పనిచేయడం జరిగింది.కాంగ్రెస్ వాళ్లు మోసపూరితమైన మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గెలవడం జరిగింది గెలిచిన నుండి ఇంతవరకు ఎవరికి కూడా న్యాయపరమైనటువంటి హామీలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసినందుకు మా చెప్పుతో మేము కొట్టుకుంటున్నామని మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తేనే మళ్లీ అందరికు సమన్యాయం జరుగుతుందని గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులంతా కూడా బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

# కేటీఆర్ పై ఎస్పీకి పిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

– గ్రూప్ – 1 అభ్యర్థులపై నిందలు మోపి వారి జీవితాల్లో చిచ్చుపెట్టిన కేటీఆర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని 570 మంది గ్రూప్ – 1 అభ్యర్థులు సంబంధిత అధికారులకు రూ.3 నుంచి 5 కోట్ల రూపాయలకు అమ్ముకున్నారని నిరాదార ఆరోపణలు చేసి ర్యాంకులు సాధించిన అభ్యర్థుల జీవితాల్లో కుటుంబాల్లో చిచ్చుపెట్టిన కేటీఆర్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై శుక్రవారం వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిద్రాహారాలు మాని రేయింబవళ్లు కష్టపడి చదివి ర్యాంకులు సాధించిన విద్యార్థులపై నిరాధార ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. రాజకీయ లబ్ధికోసం ఎలాంటి దారుణాలకైన ఒడిగట్టె ఇలాంటి నాయకులు సమాజానికి ఎంతో ప్రమాదకరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు తైలం శంకర్ ప్రసాద్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మం చారి, శరవంద, ఎల్ఐసి కృష్ణ, యాదగిరి, ఎస్ ఎల్ ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22 నుండి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు



**మల్దకల్ సెప్టెంబర్19(ప్రజా జ్యోతి డివిజన్):** మల్దకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవస్థానంలో ఈనెల 22 నుండి అక్టోబర్ 2 వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇల్లూరి నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదాం శ్రీనివాసులు,సంఘస్థాపకులు,స్టేట్ కౌన్సిల్ సభ్యులు మనసాని నాగరాజు,ఆవోప అధ్యక్షులు నరహరి వెంకటేష్ ,ప్రధాన కార్యదర్శి గనేకల్ రామకృష్ణ,యువజన సంఘం అధ్యక్షులు నరహరి ప్రవీణ్ కుమార్,మహిళా సంఘం అధ్యక్షురాలు ఇల్లూరు పద్మజ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆవరణలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి రోజుకు ఒక అలంకరణలో పూజలు,ప్రతి రోజు సాయంత్రం కుంకుమార్చనలు నిర్వహిస్తారని తెలిపారు.22న,శ్రీ బాలా త్రిపుర సుందరి,23న,శ్రీ గాయత్రీ దేవి,24న,శ్రీ అన్నపూర్ణాదేవి,25న,శ్రీ కాత్యాయనీ దేవి,26న,శ్రీ మహాలక్ష్మీదేవి,27న,శ్రీ మహా చండీ దేవి,28న,శ్రీ లలితా త్రిపుర సుందరి,29న శ్రీ సరస్వతీ దేవి,30న,శ్రీ దుర్గా దేవి,అక్టోబర్ 1న,శ్రీ మహిషాసుర మర్దని,2న, విజయదశమి పర్వదినం రోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, కుంకుమార్చనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు హోమం,గోపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రులు కావాలని వారు తెలిపారు.

# 'ఫ్రైడే -డ్రైడే' కార్యక్రమం



**చిన్నంబావి మండల పరిధిలోని సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి: మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం "ఫ్రైడే – డ్రైడే" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్ ప్రాంగణం మరియు పరిసరాలను వర్కర్లు శుభ్రపరిచారు.కార్యక్రమంలో మాట్లాడిన హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇళ్ల వద్ద చెత్త, పాత వస్తువులు ఉంచడం వల్ల దోమలు పెరిగి విషజ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని వివరించారు. అందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలవాటు చేసుకోవడం ఆరోగ్యానికి ఎంతో అవసరమని, "ఆరోగ్యమే మహాభాగ్యం" అన్న సూత్రాన్ని ఎప్పటికీ మరవొద్దని విద్యార్థులకు సూచించారు.అలాగే, తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో, విద్యార్థులు ఈ సమయంలో సమయాన్ని వృథా చేయకుండా ఉదయం నడక అలవాటు చేసుకోవడంతో పాటు, మధ్యాహ్నం మరియు సాయంత్రం పూటల్లో చదువుకు సమయం కేటాయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వర్కర్లు నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 2న హైదరాబాద్‌లో

# మాలల రణభేరి మహా సభను జయప్రదం చేయండి

– మాల మాహనాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య, వనపర్తి జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో శుక్రవారం మాల మాహనాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య, వనపర్తి జిల్లా అధ్యక్షుడు మొలకలపల్లి మద్దిలేటి అధ్వర్యంలో మాలల రణభేరి మహాసభ కరపత్రాల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ద్వారా మాలలు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం రోస్టర్ పాయింట్లను సరిచేయాలని అంతవరకు ఎలాంటి ఉద్యోగా నియమకాలు చేపట్టరాదని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన ఆర్టీసీ ఉద్యోగాలలో 1747 పోస్టులలో ఎస్సీలకు 118 పోస్టులు కేటాయించిందన్నారు. అందులో మాదిగలకు 90 పోస్టులు కేటాయించి మాలలకు కేవలం 28 పోస్టులు మాత్రమే కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. రోస్టర్ పాయింట్లలో 16 రోస్టర్ పాయింట్ కేటాయించకుండా 22వ రోస్టర్ పాయింట్ కేటించడం వలన వేల సంఖ్యలో మాలలు ఉద్యోగాలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని మాల సమాజాన్ని కోరుతున్నామని అన్నారు. నవంబర్ 2న హైదరాబాదులో జరిగే మాలల రణభేరి సభకు మాలలు వేలాదిగా తరలివచ్చి రాష్ట్ర రాజధాని దిగ్బంధం చేసి మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని, నష్టాన్ని ప్రభుత్వానికి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర యుజన అధ్యక్షుడు వి. సుధాకర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి. రమేష్ కుమార్, వనపర్తి మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు అంబాటి రవి, వనపర్తి మండల అధ్యక్షుడు విజయ్, రమేష్,నాగరాజు, శివ, బీజ్జా వెంకటేష్, చిన్న దాస్, పెద్ద దాస్, తదితరులు పాల్గొన్నారు.

# నెట్టెంపాడు గ్రామాల విద్యార్థుల కోసం అదనంగా బస్సు నడపాలి

– పివైఎల్, జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 19:**గద్వాల నుండి నెట్టెంపాడు పరిసర గ్రామాలకు విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు నడపాలి.గద్వాల డిపో ఆఫీస్ సూపర్వైజర్ విజయకుమార్ కు వినతిపత్రం అందజేసిన గద్వాల జిల్లా పివైఎల్ అధ్యక్షుడు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ, నెట్టెంపాడు,ఖమ్మంపాడు, గార్లపాడు,నాగర్ దొడ్డి, ఉప్పేరు,ద్యాగ దొడ్డి, వామనపల్లి,గూడెందొడ్డి నుండి కాలేజీలకు గద్వాలకు వచ్చే విద్యార్థులు ప్రభుత్వ వాహనమైన బస్సులో ఫుట్ పాత్ పై నిలబడి ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు అని అన్నారు.విద్యార్థులు పట్టుకున్న ఫుట్పాత్ పై ఉన్న ఇనుప గడ్డలను పట్టుకోవడం ద్వారా అది ఊడితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఉదయం సాయంత్రం వేళల్లో విద్యార్థులు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. విద్యార్థుల ప్రయాణం పట్టు జారితే ప్రమాదమే ఈ విధంగా ప్రయాణిస్తుంటే కూడా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు అని ప్రయాణికులు అంటున్నారు.అధికారులు చొరవ తీసుకొని బస్ సర్వీసులను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి. జమ్మిచెడు కార్తీక్,పివై ఎల్ నాయకులు రాకేష్, భీమేష్,సునీల్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

– అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థిక మిగులు చేసుకోవచ్చుని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య సూచించారు. స్వచ్ఛత హి సేవా – 2025 లో భాగంగ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శుక్రవారం లీడ్ బ్యాంక్ కార్యాలయం, వనపర్తి జిల్లా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉదయం స్థానిక నల్ల చెరువు ట్యాంక్ బండ్ పరిసరాల్లో స్వచ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగ ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్న చెత్త ను శుభ్రం చేసి ప్లాస్టిక్ కవర్లు, చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డును తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమిలో ప్లాస్టిక్ జరుగకుండా భూమిలో నీటిని ఇంకనివ్వకుండా పర్యావరణాన్ని నాశనం చేస్తుందన్నారు. అంతేకాకుండా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్ల పైన, కాలువల్లో కాకుండా తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ వాహనాల్లోనే వేయాలని సూచించారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంవల్ల దోమలు ఈగలు పెరిగి అనేక అనారోగ్య సమస్యలకు కారణాలు అవుతాయని అన్నారు. అనారోగ్యాల వల్ల సంపాదించిన డబ్బులు ఆసుపత్రికి వెచ్చించాల్సి వస్తుందని అందువల్ల పరిసరాల శుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, సహాయం లీడ్ అధికారి సాయి కుమార్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ

# కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

– విద్యార్థులు చక్కగా చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలి – తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగాలి





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని, మీరు అనుకున్న లక్ష్యాలను సాధించానుకుంటే నిబద్ధత కఠోర సాధన చేసి ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారా మీ కలలను సాధించుకోవచ్చని, యువత తమ సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్న ఉద్యోగాలను సాధింగలరని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం పెద్దమందడి ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు సహకారంతో పాఠ్య పుస్తకాలలో ఉన్న విజ్ఞాన భాండాగారాన్ని పిల్లల్ని ఆకర్షించే విధంగాతరగతి గదులకు కార్టూన్లు, సైంటిస్టుల చిత్రాలతో పెయింటింగ్ వేయించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పెయింటింగ్ వర్క్ ను పాఠశాల తరగతి గదులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సత్ప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలనీ ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలన్నారు. చాలా సంత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారిందని ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారనీ అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చునని తెలిపారు. జిల్లాలో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలావరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చినవారే నని విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన యువతను పాఠశాల ప్రధానోపాధ్యాయులను శాలువాతో ఎస్పీ సన్మానించారు ఈ కార్యక్రమంలో పెద్దమందడి విద్యాశాఖ అధికారి మంజులత, పెద్దమందడి ఎస్సై శివకుమార్, ఈ సి టి ఓ ప్రసన్న రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు జీకే శ్రీనివాస్, రోజా రాణి, కిరణ్ కుమార్, సుచిత్ర, ఈశ్వర్, మధు, పాఠశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లావాదేవీల పై విఓఏ

# గ్రామ సంఘం అధ్యక్షురాళ్లకు ఒక రోజు శిక్షణ



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 19:** విఓఏ సంఘం అధ్యక్షురాలకు లావాదేవీల పై ఒకరోజు శిక్షణ సెర్ప్ సిఈఓ ఆదేశానుసారం జోగులంబ గద్వాల డిఆర్డిఓ ఆద్వర్యంలో జోగులంబ గద్వాల జిల్లా,ఉండవల్లి మండలం లోని మహిళా సమాఖ్య ఆవరణంలో,మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలైన జ్యోతి అధ్యక్షతన విఓఏ గ్రామ సంఘం అధ్యక్షురాలకు నగదు రహిత లావాదేవీలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎగ్జిక్యూటివ్ వెంకట్ మాట్లాడుతూ..మండలం లోని మహిళలంతా కూడా నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ వెంకట్ శిక్షణలో తెలిపారు అలాగే ఉండవల్లి మండలాన్ని పైలేట్ మండలంగా ఎంపిక కావడం జరిగింది అని తెలిపారు.ఈ శిక్షణలో ఫోన్ పే,గూగుల్ పే,పేటియం,భీమ్ ఆప్ ల ద్వారా లావాదేవీలు జరపాలని తెలిపారు అలాగే నగదు లావాదేవీలు జరపరాదని చెప్పారు ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని అన్నీ మండలాలలో కూడా ఈ శిక్షణ జరుగుతుందని సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ వెంకట్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డిపిఎం సలోమి,ఏపీఎం శోభారాణి,సిసి లు,వోఏ లు,మరియు సిఆర్‌పి లు,అన్నీ గ్రామ సంఘాల ఓబిలు పాల్గొన్నారు.

## పార్కులోకి

# వాకర్లను అడ్డుకోవడం తగదు




**దేవరకద్ర సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి** నల్లకుంట.స్మానియా విశ్వవిద్యాలయం ఓయూ/పరిధిలో ఆక్సిజన్ పార్కులో నడక సాగించాలా వాకర్సులకు అనుమతి కల్పించాలని బి ఆర్ ఎస్ అధికార ప్రతినిధి ఆలూరు పరమేశ్వర్ శుక్రవారం కోరారు.ఓయూలకు రాకుండా బీమా హాస్టల్ సమీపంలో గేటు లోపలికి అనుమతి ఇవ్వడం లేదు దయచేసి వైస్ ఛాన్సర్ మరియు సిబ్బందికి గేట్ తాళం వేయకూడదని కోరుచున్నాను అంబర్పేట్ నియోజకవర్గం శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు చాలామంది నిత్యం ఆక్సిజన్ పార్కు వెళ్తారని వెంటనే బీమా హాస్టల్ సమీపంలో గేటును తీరవాలని కోరుచున్నాము పంపియాలని కోరుచున్నాము.

## మాజీ ఎంపీపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

- వేను వెంటనే గ్రామ యువకులతో కలిసి రోడ్ల మరమ్మత్తులు నిర్వహించి
- తెల్లారేసరికి ఆర్టీసీ సేవలు పునర్ ప్రారంభం
- సంతోషంలో గ్రామస్తులు



**పలిమెల సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** పలిమెల మండలం దమ్మురు గ్రామపంచాయతీ కి తెల్లారేసరికి ఆర్టీసీ సేవలు పునర్ ప్రారంభం కావడంతో మాజీ ఎంపీపీ కి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యను తన సమస్యగా భావించి వెనువెంటనే స్పందించి దమ్మూర్ గ్రామపంచాయతీ పరిధిలో నీ రోడ్లను తన సొంత ఖర్చుతో గ్రామ యువకుల సహకారంతో మరమ్మతులు నిర్వహించి గుంతలను పూడ్చి సమస్యను మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకి తెలియపరచి తెల్లవారేసరికి గ్రామానికి ఆర్టీసీ సేవలు పునర్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్న మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క కు గ్రామ ప్రజలు, ప్రయాణికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకు అతీతంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాజీ ఎంపీపీ కురుసం బుచ్చక్క చేసిన సేవకు కృతజ్ఞతలు తెలిపారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజల వెంటే ఉంటానని ప్రజల సమస్యలను నా సమస్య భావిస్తానని, నా జీవితం ప్రజా సేవకే అంకితం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి రామ్మోహన్, గ్రామ యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీ రద్దు చేయాలి..

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ..
- సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్..



**టేకుమట్ల సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :** టేకుమట్ల మండల కేంద్రం చలివాగులోని ఇసుక క్వారీని రద్దు చేసి సహజవనరులను కాపాడాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపెల్లి మల్లేష్లు కోరారు. శుక్రవారం రోజున చలివాగులోని ఇసుకక్వారీని సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా జరుగుతుందని, ఒక ట్రిప్పుకు పర్మిట్ తీసుకుని అనేక ట్రిప్పులు ఇసుక రాత్రి అనక పగలు అనక తరలిస్తూ కొంతమంది సొమ్ము చేసుకుంటున్నారని, ఇసుకను విచ్చలవిడిగా డంపులు చేస్తూ లారీలద్వారాపట్టణాలకు తరలిస్తున్నారని అన్నారు. ఈ దందా చేస్తున్న అధికారపార్టీ, మరియు ప్రతిపక్ష పార్టీల నాయకులు మండల ఉన్నత అధికారులపై ఒత్తిడి చేసి పర్మిట్లును, పట్టుబడిన వాహనాలను విడిపించుకుంటున్నారని, చిట్యాల మరియు రేగొండ మండలాలకు సంబందించిన ట్రాక్టర్లు అధికసంఖ్యలోడంపులు చేస్తూ ఇసుకను పట్టణాలకుతరలిస్తున్నారు.కంచె చేను మేస్తే కాపాడేవారు ఎవరు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. రోజు వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా రవాణా జరుగుతుందని, ట్రాక్టర్ డ్రైవర్లు అధిక వేగంతో, ఇష్టరీతిననడుపుతుండటం మూలంగా దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని ఈ దందా ఇలానే కొనసాగితే రానున్న రోజుల్లో సాగు, తాగునీరుకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందని, ఇకనైనా అధికారులు స్పందించి టేకుమట్ల ఇసుక క్వారిని రద్దు చేసి టేకుమట్ల ప్రాంత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మాత్రమే పర్మిట్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మహోత్సవ వేడుకలు

- పౌష్టిక ఆహారమే పసిపిల్లల ఆరోగ్యానికి శ్రీరామరక్ష-రేగొండ సూపర్వైజర్ సంధ్య



**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 19 :** పిల్లల శారీరక అభివృద్ధికి సరైన పోషకాలు అందించినప్పుడు పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని ఐసిడిఎస్ రేగొండ సూపర్వైజర్ సంధ్య పేర్కొన్నారు, శుక్రవారం రేగొండ మండల కేంద్రంలోని పోషణ మహోత్సవం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా నాలుగవ అంగన్వాడి కేంద్రంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటే ఎలాంటి రోగాలు దరిచేరమని, చిన్నారులు ఆరోగ్యం గా ఉంటారన్నారు.పోషణ అలవాట్ల గురించి,శుద్ధి చేసిన తాగునీరు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత తీసుకోవాల్సిన ఆహార జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.పిల్లల ఎదుగుదల శారీరక మానసిక వికాసం కోసం అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నామాల రజిత, బొట్ల విమల, బండి ఉమ, మడగాని సుజాత, అయా శ్రీలత, తల్లిదండ్రులు వేణు, నాగరాజు, సత్యనారాయణ, హేమంత్, సిద్ధార్థ, ఆనంద్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగానికే కానీ మనసుకు కాదు



**రాయపర్తి సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** మన ఆరోగ్యం బాగున్నంతవరకు ప్రజాసేవ చేయవచ్చని విద్యార్థులకు బోధన అందించవచ్చా అని అన్నారు. పదవీ విరమణ అనేది మన చేస్తున్న వృత్తికే కానీ మన మనసుకు కాదని, శేషకాలమంతా విద్యార్థులకు సేవ చేయొచ్చని మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొత్తూరు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునీ పదవి విరమణ. వరంగల్ జిల్లా రాయపర్తి మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ శుక్ర వారం కొత్తూరు పాఠశాలల్లో పనిచేస్తున్న ఆకారపు స్వామి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కొత్తూరు ఇరు పాఠశాలల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గిరిజన సంక్షేమ అధ్యాయాన కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే నాయిని

- గ్రూప్స్ ప్రిపరేషన్ లో ఉన్న విద్యార్థులందరికీ సొంత ఖర్చులతో మెటీరియల్ ఇస్తానని హామీ
- ప్రభుత్వం విద్యా వైద్యం వ్యవసాయం కోసం ప్రత్యేక దృష్టి సారించింది
- మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉంటానని భరోసా అందించిన ఎమ్మెల్యే నాయిని





**హన్మకొండ 19 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండలోని బాలసముద్రం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎంపీటీసీ (మల్టీ పర్పస్ ట్రైనింగ్ సెంటర్) ను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి సందర్శించారు. కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, బోధనా ప్రమాణాలపై సమీక్ష జరిపారు. గ్రూప్స్ ప్రిపరేషన్ చేస్తున్న విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులందరికీ నేను స్వయంగా ఖర్చు భరించి అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేస్తానని అని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. కేంద్రంలో మరిన్ని ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని భరోసా ఇచ్చారు. అవసరమైతే ప్రభుత్వ స్థాయిలో పిటిషన్లు పెట్టి సౌకర్యాలు పొందేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఉమ్మడి జిల్లా నుంచి ప్రత్యేకంగా విద్యానభ్యసించడానికి వచ్చిన విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఇంటర్ విద్యార్థులను కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ప్రేమకల, ప్రిన్సిపాల్ శ్రీరాములు, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండల ప్రజలకు అద్భుతమైన సేవలందించిన 108 సిబ్బంది

**అభినందించిన జిల్లా మేనేజర్**





**ఆత్మకూరు, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండల ప్రజలకు 108 సిబ్బంది అద్భుతమైన సేవలందించారు. శుక్రవారం ఆత్మకూరు మండలంలోని పీహెచ్సీలో 108 మరియు 102 అంబులెన్స్లను హన్మకొండ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ తనిఖీ చేశారు. అంబులెన్స్లోని అత్యవసర వైద్య పరికరాలు, మందులను రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనవరి నుండి ఆగస్టు వరకు 960 ప్రాణాలు కాపాడిన సందర్భంగా 108 సిబ్బందిని అభినందించారు. మండలంలోని ప్రజలు వర్షాకాలంలోని వివిధ వ్యాధులతో ఆపత్కాల సమయంలో 108 ను వాడుకోవాలని సూచించారు. ఫోన్ రాగానే 30 సెకండ్లలో బయలుదేరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు చేయాలని సూచించారు. 102 సర్వీస్ ను గర్భం దాల్చినప్పటి నుండి డెలివరీ అయ్యే వరకు ప్రతి నెల హాస్పిటల్ చెకప్ కోసం ఇంటి దగ్గర నుండి హాస్పిటల్ కి హాస్పటల్ నుండి ఇంటికి ఉచితంగా చేర్చబడును. మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు గవర్నమెంట్ హాస్పిటల్ లో డెలివరీ అయిన ప్రతి స్త్రీని చంటి పాపతో సహా తెలంగాణ ప్రాంతంలోని ఏ జిల్లాకైనా ఉచితంగా వాళ్ళ ఇంటికి చేర్చబడును ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాలు తెచ్చుకోవద్దని జిల్లా మేనేజర్ సూచించారు. 2025 సంవత్సరంలో 760 ప్రాణాలు కాపాడారు. జనవరి నుండి ఆగస్టు వరకు ఆత్మకూరు 102 అంబులెన్స్ 2360 గర్భిణీలకు సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఈఎంఈ మంద శ్రీనివాస్, ఈఎంటి లు రమేష్, నరేష్, పైలెట్స్ కత్తుల రాజు, ముత్యాల ప్రకాష్, 102 కెప్టెన్ జగదీష్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నుంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

**పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన సదస్సు**





**ఆత్మకూరు, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** ప్లాస్టిక్ నుంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని లయన్స్ క్లబ్ ఆత్మకూర్ శాఖ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఎంపీపీఎస్ ఆత్మకూర్ గొల్లవాడ పాఠశాలలో ప్లాస్టిక్ ను వాడడం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆత్మకూర్ శాఖ ఆధ్వర్యంలో "పర్యావరణం పరిరక్షణ - అందరి బాధ్యత" అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. నిత్యజీవితంలో ప్లాస్టిక్ వాడడం వల్ల మనుషులు, జంతువులు రోగాల బారిన పడుతున్నారని, ప్లాస్టిక్ వల్ల నీరు కూడా కలుషితం అవుతుందని దానివల్ల రోగాలు తొందరగా వ్యాపిస్తాయని అన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి కాగితం సంచులు, జనపనారతో చేసిన సంచులు వాడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు చేతి సంచులు పంపిణీ చేశారు. అనంతరం హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు రసాయనాలు వాడని పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ టింగిల్ కారి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నాగ బండి శివప్రసాద్, ఉపాధ్యక్షులు పాపని రవీందర్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు రేవూరి దేవేందర్ రెడ్డి, కోశాధికారి బాదం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అధికారుల వత్తాసు

- ఎమ్మెల్యేను, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నదళారులు
- ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇతర ప్రాంతాలకు అక్రమఇసుక రవాణా
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలు కట్టుకుంటున్న ఇందిరమ్మ ఇండ్లకు తక్కువ ధరలో ఇసుక అందించాలనే సంకల్పంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండలాల్లో వారే ధరలను నిర్ణయించి ఉచితంగా ఇసుకను వాడుకోవాలని సూచిస్తే, దళారులు అధికారులు కుమ్మక్కై మండలం నుంచి రోజు వందల సంఖ్యలో ఇసుకను తరలిస్తూ డంపుచేసి నియోజకవర్గాలు దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, నియంత్రించాల్సిన అధికారులుఅక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మండలంలో అక్రమ ఇసుక నియంత్రించాలని నిజమైన లబ్ధిదారు లకే ఇసుక అందేలా చర్యలుచేపట్టాలని, టేకుమట్ల మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లపేరుచెప్పి, కొంతమంది దళారులు ముఠాగాఏర్పడి, అధికారులను దగ్గర చేసుకుని ఎమ్మెల్యేను, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తూ, పదుల సంఖ్యలో పర్మిషన్లుతీసుకుని, రోజు వందల ట్రాక్టర్లను ఇతర ప్రాంతాలకు తరలించుకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దళారులవల్ల టేకుమట్ల ఇసుక సంపద అంతరించి పోవడంతోపాటు, వాహనాల రాకపోకలకు రోడ్లు పాడైపోతున్నాయి అని ప్రజలు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని ఆందోళనలో ఉన్నారన్నారు. నియోజకవర్గంలో మొగుళ్లపల్లి, టేకుమట్ల, చిట్యాల మండలాలలో పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ,కేవలం టేకుమట్ల వాగులోంచే ఇసుకను తరలించకపోవడం పట్ల ఇక్కడి అధికారులు దళారులకు ఎంతసహకరిస్తున్నారో అర్థమవుతుందన్నారు. టేకుమట్ల మండలం ట్రాక్టర్ యజమానులు ఇసుకను తరలిస్తే కేసులు చేస్తున్న అధికారులు,ఇతర మండలాల వారు టేకుమట్లకి వచ్చి ఇష్టమున్నన్నీ ట్రిప్పులు తీసుకెళ్తే కేసులు కాకుండా రక్షించడంలో అంతర్యమేమిటన్నారు. ఇప్పటికైనా టేకుమట్ల తోపాటుమొగుళ్ళపల్లి, చిట్యాల వాగులకు ఇసుక క్వారీలను కేటాయించి, కేవలం ఇందిరమ్మలబ్ధిదారులకు మాత్రమే ఇసుకను ఉచితంగాతరలించేలా చర్యలుతీసుకోవాలని, అధికారుల పర్యవేక్షణలో కేటాయించిన ట్రిప్పులుమాత్రమే తీసుకో వెళ్లేలా చూడాలన్నారూ. అనంతరం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసిల్దార్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైనాల రవీందర్, బండ శ్రీకాంత్, నాంపల్లి వీరేశం,పెరుమాండ్ల క్రాంతి, దొంతుల శ్రీనివాస్, కుర్రే మల్లయ్య, గొల్లెపెల్లి వెంకటేశ్వర్లు, అల్లం ఓదెలు, గజ్జి రమేష్, వైనాల యశ్వంత్ కొలుగూరిఅనిల్, నానవేని రాజు, నునేటి రమేష్, బొల్లేపెల్లి శ్రీకాంత్, పెసరు విగ్నేష్, కోరేచందు, వంగ రాంబాబు, బోనగిరి తిరుపతి, బొంకూరిరాములు, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

## వడుప్సా ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక

**ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘాల సభ్యులు సభ్యులు రవిచందర్**


కె. జ్యోతి, పి. భాగ్యలక్ష్మి, జి. లావణ్య, బి. సరిత, కె. వెంకటరెడ్డి, పి. రవీందర్, ఎమ్. రజిత, కె. శిరీష, ఆర్. కిరణ్

**రాయపర్తి సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** ప్రతి సంవత్సరం గురుపూజోత్స వమును పురస్కరించుకొని వడుప్సా వరంగల్ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాయపర్తి మండలము నుండి లహరి పబ్లిక్ స్కూల్, రాయపర్తి నుండి పి భాగ్యలక్ష్మి మరియు కే.జ్యోతి శ్రీ మహాత్మా హై స్కూల్ నుండి జీ.లావణ్య పి.రవీందర్ మరియు ఆర్ కిరణ్ సరస్వతి విద్యా నికేతన్ పెరిక వేడు నుండి కే.శిరీష మరియు ఎం రజిత సెయింట మేరీస్ స్కూల్ కాట్రపల్లి నుండి ఎం.రమేష్ బి.సరిత మరియు కే.వెంకట్ రెడ్డి మొదలగువారు ఉత్తమ ఉపాధ్యాయ ఉపాధ్యాయులుగా ఎంపికైనట్టు మండల ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు తంగేళ్ల రవి చందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వడుప్సా ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ప్రైవేట్ పాఠశాలల నుండి 18 వ తేదీన ఎంపికైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ట్రస్మా కార్యవర్గం చే మరియు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చే సన్మానించడం జరిగిందన్నారు. ప్రైవేట్ యజమాన్యాలు ఈ సందర్భంగా వీరిని అభినందించారు, సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ యజమాన్య సభ్యులు తంగెళ్ల రవి చందర్, ఉమారాణి, శిబు పాల్, సోమయ్య, కుంట రమేష్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్, రమేష్, రాము, శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఏ తెలుగు ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

- జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న

**హన్మకొండ, 19 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ హంటర్ రోడ్లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం, జానపద గిరిజన విజ్ఞాన పీఠంలో 2025-2026 సంవత్సరానికి ఎంఏ తెలుగు రెగ్యులర్ కోర్సు ప్రవేశానికి శనివారం ఎంఏ తెలుగు ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని జానపద గిరిజన విజ్ఞాన పీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వివరాల కోసం 99891 39136, 99894 17299 సెల్ నెంబర్ల ద్వారా సంప్రదించాలని సూచించారు

## శ్రీ భద్రకాళీ దేవాలయం దేవీ శరన్నవరాత్ర మహోత్సవాలు

- దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**హన్మకొండ 19 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** శ్రీ భద్రకాళీ దేవీశరన్నవరాత్ర మహోత్సవాలకు విచ్చేయ వలసినదిగా తెలంగాణా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖను హైదరాబాదు తమ నివాసంలో దేవాలయ చైర్మన్ డాబబ ది. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీ అనంతుల శ్రీనివాస్, శ్రీ మూగ శ్రీనివాస్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, శ్రీ భద్రకాళి శేష దేవాలయ సిబ్బంది ఆహ్వాన పత్రికను అందజేసి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందించి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించామని శ్రీ భద్రకాళి దేవాలయ కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనర్, రామల సునీత తెలిపారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ ప్రతినిధులు



**హసన్పర్తి, సెప్టెంబర్-19(ప్రజాజ్యోతి) :** హసన్పర్తి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి అయినవోలు మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రెండవసారి ఆలయ చైర్మన్గా నియమితులైన ప్రభాకర్ గౌడ్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారులకు సిరికొండ ఆశీస్సులు



**శాయంపేట, సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** మండలంలోని గోవిందపురం గ్రామానికి చెందిన నర్ర దేవి సదానందం దంపతుల పుత్రికలు సింధు శ్రీ, నాగ శ్రీ,ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ శుభకార్యానికి తెలంగాణ తొలి శాసనసభాపతి శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుర్రం రవిందర్.మాజీ ఎంపీటీసీ బగ్గి రమేష్, మామునూరి రాజయ్య గణేష్, కొమ్ములు శివ, యువ నాయకులు కొత్తగట్టు సాయిక్రిష్ణ,జట్టి కిరణ్, మహేష్, రాజుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమాకారుల ఫోరం జిల్లా కోఆర్డినేటర్గా తుడుం వెంకటేష్



**శాయంపేట సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్ ఆదేశం మేరకు హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ గా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన తుడుం వెంకటేష్ ని నియమించినట్లు టియుఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పోడి శెట్టి గణేష్ తెలిపారు. వారి చేతుల మీదుగా నియమక పత్రం అందుకున్నారు . ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన ఉద్యమకారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 2023 కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అమలుపరచిన అంశాల ప్రకారం తెలంగాణ ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం, అదేవిధంగా 25 వేల గౌరవేతనం ఉచిత బస్సు ట్రైన్ సౌకర్యం అమలు చేయాలని అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరిచి స్థానిక సంస్థల ఎన్నికలకు పోవాలని లేని పక్షంలో ఉద్యమకారుల చేతిలో ఘోర పరాభావం తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షులు కొమ్ముల శివ, శాయంపేట టౌన్ అధ్యక్షులు రంగు మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెబోయిన సారయ్య, యూత్ నాయకులు బెరుగు రాకేష్, పెంబర్తి వినయ్, ఎర్ర తిరుపతిరెడ్డి, తుమ్మ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు....

### తెలంగాణ డైరీ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి

చిట్యాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గం, చిట్యాల మండలంలోని ఉరుమడ్ల





గ్రామానికి చెందిన కోనేటి ఎల్లయ్య, కోనేటి నరసింహ, కోనేటి నాగయ్య, జన్నపాల బక్కయ్య, పాకాల లింగయ్య, రొయ్య గోపాల్, సుంకరబోయిన నాగయ్య, కోనేటి లింగస్వామి, సింగపంగా నరసింహ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలనకు ఆకర్షితులై రాష్ట్రంలో అనేకమంది ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, మాజీ ఎంపీటీసీ పోలగొని స్వామి, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, జన్నపాల శ్రీను, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, ఉయ్యాల మల్లేష్, మేడబోయిన శ్రీను, వస్కుల శంకర్ తదితరులు

## తెల్లబెల్లిపాఠశాలకు సీసీ కెమెరాలు బహుకరణ.

నడిగూడెం, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:
నడిగూడెం మండలం తెల్లబెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఖమ్మం జిల్లాకు చెందిన సాఫ్ట్ వేర్ అధినేత బత్తినేని రాకేష్ దాతృత్వంతో గ్రామానికి చెందిన కొల్లు సురేష్ కుమార్ ఐపీఎస్ సౌజన్యంతో 75 వేల రూపాయల విలువగల 8 సిసి కెమెరాలు, 20 వేల రూపాయల విలువైన కెంట్ వాటర్ ఫిల్టర్, విద్యార్థులకు జెర్సీలు, బ్యాగులు, గొడుగులను శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జిల్లపల్లి పద్మావతి మాట్లాడుతూ బత్తినేని రాకేష్ కు పాఠశాలకు వారందించిన



సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బాలానగర్ డీసీపీ కొల్లు సురేష్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ జీవితంలో విజయానికి దగ్గర దారి విద్య మాత్రమేనని చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని కోరారు. తాను కూడా ఈ గ్రామంలోని ఇదే పాఠశాలలో నేలపై కూర్చొని చదువు అభ్యసించి గురువులు నేర్పిన క్రమశిక్షణతో, పట్టుదలగా చదువుకొని ఈ స్థాయికి ఎదిగానని చెప్పారు.
దాత బత్తినేని రాకేష్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్




లాంటి కంప్యూటర్ కోర్సులను నేర్చుకొని మీరు కూడా మంచి ఉన్నత ఉద్యోగాలు పొందాలని, పది మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని చెప్పారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి కొల్లు నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని మెరుగైన భవిష్యత్తు నిర్మించుకోవాలని చెప్పారు.
ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం బత్తినేని రాకేష్ ,బత్తినేని ప్రకాష్ ల తండ్రిగారైన బత్తినేని నాగప్రసాద్, కొల్లు సురేష్ కుమార్ కొల్లు నాగలక్ష్మి గార్లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ అధినేత సతీష్ మాజీ సర్పంచ్ దేవబత్తిని వెంకట నరసయ్య చొక్కా బాబురావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సామినేని శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, వెంకటరమణ,వేముల సైదులు,యాదగిరి, శ్రీహరి,కొంపెల్లి శ్రీనివాసరావు, సీతారామయ్య,సరళ దేవి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి.స్వరూప సి ఆర్ పి రామారావు, బోధ నేతర సిబ్బంది ఎండి రఫీ,వరలక్ష్మి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు....

## మహిళల ఆరోగ్యమే సమాజ అభివృద్ధికి పునాది

### వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి

తుంగతుర్తి, సెప్టెంబర్ 19,(ప్రజా జ్యోతి):

మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని, మహిళా ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా - శక్తివంతమైన కుటుంబం అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వెంపటి గ్రామంలో




మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి వైద్య అధికారి డాక్టర్ లింగమూర్తి మాట్లాడుతూ.... ప్రజా భాగస్వామ్యంతో మహిళలకు సమగ్ర వైద్య ఆరోగ్య సేవలు అందించడం ఆరోగ్య సేవలను సులభతరం చేయడం, మహిళల ఆరోగ్య జీవనశైలి మెరుగుపరచడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. దీనిలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కంటి సమస్యలు, రక్తపోటు, మధుమేహం, నోటి వ్యాధులు,రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పరీక్షలు, టిబి, కుష్టు వంటి వ్యాధుల నిర్ధారణకు ప్రత్యేక నిపుణులతో పరీక్షలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ శిబిరంలో రక్తహీనతతో బాధపడుతున్న కిశోర బాలికలకు 98 మందికి హెచ్ బి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డా. ఆర్. వైష్ణవి (%వీణ% జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్), డా. టీ. అర్చన (ఆర్ బి ఎస్ కె మెడికల్ ఆఫీసర్), డా. సరళ, డా. కిరీటి, డా. మౌనిక రాథోడ్, డాక్టర్ మధుప్రియ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## ఒక బస్తా యూరియా కోసం రైతన్నల పడిగాపులు

### సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి, సెప్టెంబర్ ,19(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని అగ్రోస్ రైతు సేవా కేంద్రం గోదాం వద్ద రైతులతో సిపిఎం నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ మొదలవడంతో నెల రోజులు కావస్తున్న ఎరువులు అందుబాటులో లేక రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. యూరియా కోసం గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడి నిద్రాహారాలు మాని క్యూ లైన్ లో నిలబడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తారే తప్ప రైతన్నల గోడు పట్టదని అన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటివరకు రాష్ట్రానికి తొమ్మిది మెట్రో టన్నుల యూరియా అవసరముండగా ఇప్పటివరకు కేవలం ఐదు మెట్రిక్ టన్నులు మాత్రమే ఇచ్చిందన్నారు. అన్నదాతల కోసం ప్రభుత్వాలు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు. ఇక్కడున్న అగ్రికల్చర్ ఆఫీసర్స్ టోకెన్ సిస్టంతో ఒక రైతుకు ఒక టోకెన్ ఇవ్వడంతో రెండు ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా 5 ఎకరాలు ఉన్న రైతుకు ఒకటే బస్తా 10 ఎకరాలు ఉన్న రైతుకు



ఒకటే బస్తా ఇస్తున్నారు. ఎటు సరిపోని స్థితిలో పంటలు నష్టపోయే పరిస్థితి అన్నదాతలకు ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతుల గోడిని పట్టించుకోవాలని, సరిపడా ఎరువులు అడిగిన రైతులందరికీ ఇవ్వాలని దళారు వ్యవస్థను నివారించాలన్నారు. ప్రతి షాపులో యూరియా అందుబాటులో తక్కువ ధరలకు దొరికే విధంగా ఉండాలని ఆయన అన్నారు. లేని ఎడల సిపిఎం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని రైతులను ఏకం చేసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నక్కనబోయిన నరసింహ, బండి రవి, వెంకటయ్య, నల్లపు నాగరాజు, మేకల చంద్రయ్య, దండిగా వీరయ్య, ఆకులపల్లి వెంకటయ్య, అలివేలు, నాగరాజు, పరమేష్, వేలాద్రి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల క్షీరాభిషేకం

### రైతు బాంధవుడు బి ఎల్ ఆర్ అంటూ సంబరాలు

దామరచర్ల, సెప్టెంబర్ 19,( ప్రజాజ్యోతి ):
రైతుల సంక్షేమం కోసం రెండు కోట్ల రూపాయలు విరాళామందించిన రైతు బంధువుడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అంటూ దామరచర్ల మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు ధనావత్ సిద్దునాయక్ ఆధ్వర్యంలో నార్కట్ పల్లి - అద్దంకి రహదారిపైకి పెద్ద ఎత్తున చేరుకున్న కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సిద్దూ నాయక్ మాట్లాడుతూ యూరియా కోసం రైతులు పడుతున్న బాధలను తన బాధలుగా భావించి, కుమారుడి వేడుకలను రద్దు చేసుకొని ఆ డబ్బులను రైతు సంక్షేమం కోసం అందజేయడం హర్షనీయమన్నారు. లక్ష మంది రైతులకు బస్తా యూరియా ఉచితంగా అందజేయాలని, మిగిలిన పైకాన్ని రైతు సంక్షేమం కోసం వినియోగించాలని కోరటం ఆయన మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. అటువంటి వ్యక్తిపై పది సంవత్సరాలు మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిరాధారమైన అసత్య ఆరోపణలు చేయటం అవగాహన రాహిత్యమన్నారు. తనపై చేసిన ఆరోపణ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని బిఎల్ఆర్




సవాలు విసిరారని, సవాలు స్వీకరించే దమ్ము లేని నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని, ఇలా తప్పుడు ప్రచారాలు చేస్తే కాంగ్రెస్ నాయకులు ఉపేక్షించరని, సరైన గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, ధీరావత్ రవితేజ, తాజా మాజీ సర్పంచ్ బంటు కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలం వేణు యాదవ్, కే నాగునాయక్, ఓర్సు వెంకటేశ్వర్లు, కర్ణం మోహన్ రెడ్డి, వంశీ నాయక్, రూపావత్ శివచరణ్, పరిగి సురేష్,లావూరి సైదా నాయక్, కోటిరెడ్డి, సుభాని,గాలీబ్ తదితరులు పాల్గొన్నారు.ఖ

## రాచకొండ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించే వరకు సిపిఎం పోరాటం

### ఈ ప్రాంత చెరువులు నింపి సాగునీరందించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సమావేశంలో నేతల నిర్ణయం

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 19, (ప్రజాజ్యోతి) :
రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి సంస్థాన్ నారాయణపురం,




చౌటుప్పల్ మండలాలకు సాగునీటిని అందించే వరకు సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ నేతలు స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు చెందిన సిపిఎం జిల్లా కమిటీ నాయకులు రాచకొండ ఎత్తిపోతల పథకం, శివన్న గూడెం ప్రాజెక్టు లపై శుక్రవారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం సాగునీరు లేక ఎన్నో దశాబ్దాలుగా రైతులు పంటలు పండించుకోలేకపోతున్నారని తెలిపారు. సాగునీటి లేకపోవడంతో వచ్చిన ఇబ్బందులతో వ్యవసాయ రంగాన్ని వదిలి ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటున్నారని తెలిపారు. ఇంకా ఈ ప్రాంత ప్రజలు ఎన్ని సంవత్సరాల పాటు సాగునీటి కోసం ఎదురు చూడాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. తక్షణం కృష్ణ జలాలతో శివన్న గూడెం ప్రాజెక్టును పూర్తి చేయాలని అక్కడి నుంచి రాచకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం ఈ ప్రాజెక్టుల కోసం సర్వేలు పూర్తి చేసి డిపిఆర్ ని ఆమోదించాలని, నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. త్వరలోనే సాగునీటి కోసం చేపట్టే ఉద్యమాల కు రూపకల్పన చేయనున్నట్లుగా వారు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు గుంటూరు శ్రీనివాసాచారి, సిఐటియు జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, మల్లేపల్లి లలిత, రాగీరు కిష్టయ్య, రెండు మండలాల సిపిఎం కార్యదర్శిలు గంగాదేవి సైదులు దూడ యాదిరెడ్డి, చింతకాయల నరసింహ, పిట్ట రాములు, జనిగల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాటం మహేష్ కు కాంగ్రెస్ నాయకుల నివాళి

చిట్యాల సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి ప్రతినిధి):
చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం సోదరుడి కాటం రాములు కుమారుడు కాటం మహేష్ ఇటీవల



మృతి చెందారు. శుక్రవారం డీసీసీ కార్యదర్శి కందిమల్ల శశిపాల్ రెడ్డి ఆ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి మహేష్ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబాన్ని, బంధువులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, దేవస్థానం మాజీ చైర్మన్ తెల్సూరు సైదులు, డైరెక్టర్ ఏర్పుల నరసింహ, నాయకులు సాగర్ల నాగరాజు, కాటం గణేష్, గుండెబోయిన శేషు, వంశీ, విగ్నేష్ ఉన్నారు.

## ఐ లవ్ మొహమ్మద్ బ్యానర్ ప్రదర్శిస్తే తప్పు కేసులు నమోదు చేస్తారా??

- బేషరుతగా యువకులపై చేసిన అక్రమ ఎఫ్ ఐ ఆర్ లను,కేసులను రద్దు చేయాలి
- మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్

భువనగిరి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)
యూపీ,ఖాన్ పూర్ లో యువకులు ఐ లవ్ మొహమ్మద్ అనే బ్యానర్ ప్రదర్శించినందుకు అక్కడ ఉన్నటువంటి బీజేపీ యోగి ప్రభుత్వం యువకులపై పెట్టిన అక్రమ ఎఫ్ ఐ ఆర్ లను రద్దుచేసి బేషరతుగా ముస్లిం జాతికి క్షమాపణ చెప్పాలని,ఇస్లాంపుర మసీదులో నిరసన వ్యక్తం చేయడం



జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి,జిల్లా అధ్యక్షులు మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ,భారత రాజ్యాంగం మాకు కల్పించిన హక్కు,అని మేము బ్రతికి ఉన్నంతవరకు మా మహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ను ఆరాధిస్తూనే ఉంటామని అన్నారు.ఎవరి మతం వారికి గొప్పదైతే,మా మతం మాకు గొప్పదని అన్నారు. కేవలం నిరసన తెలిపినందుకే ఎఫ్ఐఆర్లు నమోదు చేస్తే మేము కూడా,ఎఫ్ఐఆర్లు చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని,అన్నారు.యూపీ ప్రభుత్వం కేవలం హిందూ ముస్లిం చేసుకుంటూ విద్వేషాలను రెచ్చగొడుతుందని అన్నారు.వెంటనే అక్రమ కేసులను ఎత్తివేయాలని పోలీస్ శాఖ పై చర్యలు తీసుకోవాలని యూపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు రషీద్ యూసుఫ్ ఆసిమ్,ఆదిల్ ఆరిఫ్ ఎండీ ఇస్తియాక్,రాశేద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి నారి కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

### ముఖ్య అతిధిగా పాల్గొన్న వైద్య అధికారి

భువనగిరి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)
భువనగిరి పట్టణంలోని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో "స్వస్తి నారి స్వ శక్తి పరివార్ అభియాన్ కార్య క్రమాన్ని ప్రారంభించిన భువనగిరి,మునిసిపల్ కమీషనర్ రామలింగం,ఈ సందర్భంగా వైద్య అధికారి డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ
ప్రతి మహిళలు,ఈ ఆరోగ్య సేవలను వినియోగించుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని ఆమె పిలుపునిచ్చారు.అధిక రక్తపోటు (హై బీపీ), మధు మేహం (షుగర్),ఓరల్ క్యాన్సర్,బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు.క్షయ వ్యాధి (టిబి) పరీక్షలు చేయడం, సికెల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించడం సికెల్ సెల్ డిసీజ్ కార్డుల,జారీ, కౌన్సెలింగ్ అందించడం. జరుగుతుందని అన్నారు.అదేవిధంగా గైనకాలజీ,నేత్ర,ఈఎన్టీ, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్,సర్జన్ మొదలైన వైద్యులు,శిబిరాల్లో పరీక్షలు నిర్వహించడం యువత, మహిళలకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించబడతాయి. రక్తహీనత నివారణకు అవసరమైన జాగ్రత్తలపై యుక్తవయస్కులైన అమ్మాయిలకు అవగాహన కల్పించడం, పలు ఆరోగ్య పరమైన అంశాలపై యువతకు చైతన్యం కూడా కల్పించడం జరుగుతుందని తెలిపారు అలాగే .కేవలం ప్రభుత్వ ఆసుపత్రులు మాత్రమే కాకుండా ప్రైవేటు ఆసుపత్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవుతాయని అన్నారు మహిళల ఆరోగ్యమే లక్ష్యంగాఈ కార్యక్రమం విస్తృతంగా కొనసాగనుందని తెలిపారు.కార్యక్రమం లో డా,ప్రీతీ స్వరూప్ డా,శ్రీలక్ష్మి డెంటిస్ట్ డా నిరోషా,డా,నీతిష ఎం ఓ ఎస్ డా పాండు బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



### మీ ఇంట్లో జరాలు ఉన్నాయని
# అడిగి తెలుసుకుంటున్న ఆశ వర్కర్



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 19 ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మానపల్లి సబ్ సెంటర్ గంగారం తండా జివి పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి శుభ్రతను పాటించాలని ఇంటి ముందు నీళ్లను ఉంచరాదని ప్రతి ఇంటికి వెళ్లి జ్వరాలు వచ్చిన వారికి మాత్రలిస్తూ వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న ఆశ వర్కర్. టీవీ.క్యాన్సర్.బీపీ షుగర్. లాంటి ఏమన్నా వ్యాధులు ఉన్నాయని అడిగి తెలుసుకుంటున్న ఆశ వర్కర్ జరాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రి మనకు దగ్గరలో ఉంది కాబట్టి వెళ్లి చెక్ అప్ చేయించుకోవాలని. వారికి వివరించి చెప్పడమైంది ఎలాంటి సమస్యలు ఉన్నా మన ప్రభుత్వాసుపత్రిలో చూపించుకోవాలని ఆమె వారితో మాట్లాడవైనది. ఏఎన్ఎం శారద సలహా మేరకు ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద శారద ఆశ వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.

# దసరా పండుగకు ఊరికి వెళ్లేవారు తప్పనిసరి ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

- సెలవులకు వెళ్లే వారు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పక పాటించవలెను
- నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య




నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 19 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య విజయదశమి (దసరా) పండగ సెలవులకు వెళ్లే వారికి పత్రిక ప్రకటన ద్వారా శుక్రవారం ఈ విధంగా తెలియజేశారు. ఉదయం వేళ రద్దీ పేపర్లు, ఖాళీ సంచులు పూల మొక్కలు, హర్ ఏక్ మాల్ వస్తువు లను విక్రయించే వారి పై " నిఘా" పెట్టండి. రాత్రయితే అనుమానంగా సంచరించే వారిని ప్రశ్నించండి.శివారు ప్రాంత కాలనీలలో తాళం వేసిన ఇండ్లను టార్గెట్ చేసి రాత్రి వేళ చోరీలకు పాల్పడటం జరుగుతుంది.ఇరుగు పొరుగు వారిని ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పండి.వీలైనంత త్వరగా ప్రయాణం ముగించుకొని ఇంటి కి వచ్చేలా ప్రణాళిక వేసుకొండి.పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడుతెలుసుకోవడం మంచిది.ఇంట్లో కుటుంబ సభ్యులు వెళ్లగా ఉన్న మహిళలు, వృద్ధులు "అపరిచితులు" సమా చారం పేరుతో వస్తే నమ్మకుండా ఉండాలనీ చెప్పండి.విలువైన వస్తువులను పక్కింటి వారికి ఇచ్చినమ్మి వెళ్లకూడదు. ఊరు వెళ్లేటప్పుడు ఖరీ దైన వస్తువులు ఇంటి లో ఉంచ కపోవడమే మంచిది (లేదా) బ్యాంక్ లాకర్లో పెట్టుకోవడం మంచిదికాలనీల వారిగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలి. తాళం వేసి ఊరు వెళ్లే ముందు మీ సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం అందించండిపోలీస్ శాఖ వారికి అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించండి.ప్రత్యేకంగా మీ చుట్టు ప్రక్కల వారి ల్యాండ్ ఫోన్ నెంబరు (లేదా) సెల్ ఫోన్ నెంబర్లు మీదగ్గర ఉంచుకోవాలి. బయటకు వెళుతున్న సంగతి సోషల్ మీడియాలో పోస్ట్ చేయరాదు. విద్యుత్ గ్యాస్ లైన్ ఫ్రిడ్జ్ ఆఫ్ చేశారా లేదా గమనించాలి. ఎప్పుడైనా సమాచారం ఇవ్వదలచిన వారు దగ్గరలోని మీ పోలీస్ స్టేషన్ ను సాంప్రదించండి లేదా డయల్ 100 ను సద్వినియోగం చేసుకోండి అని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య దసరా పండక్కి వెళ్లే వారికి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు.

# నాగపూర్‌లో ఫ్రైడే డ్రై డే



కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 19,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలంలోని నాగపూర్ గ్రామంలో శుక్రవారం రోజున ఫ్రైడే డ్రై డే కార్యక్రమని ఎంపీడీఓ రాజా శ్రీనివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు నిర్మూలన, దోమల నివారణ, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఉపయోగించని పాత్రలు, డబ్బాలు, ట్యాంకులు, కుండీలలో నీరు నిల్వ చేయవద్దని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించడం ద్వారా గ్రామం మొత్తం వ్యాధి రహితంగా ఉండగలదని వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, వైద్య విస్తీర్ణ అధికారి మహేందర్ ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

# సిరికొండలో ఆరోగ్య శిబిరాలు



నిజామాబాద్ రూరల్ : సెప్టెంబర్, 19 (ప్రజా జ్యోతి) నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండలో ఆరోగ్య శిబిరాలు. స్వస్తినారి స్వస్తిక్ పరివార్ అభినయన్ అనే కార్యక్రమాన్ని మహిళల కొరకు ఉచితంగా సిరికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 22 25 28 30 1 తేదీలలో ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని డాక్టర్ అరవింద్ తెలిపారు. మహిళలు తన కుటుంబం బాగుండాలని నిరంతరం సేవలందిస్తూ తన ఆరోగ్యం పై అశ్రద్ధ చూపుతుందని అటువంటి మహిళలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి వారు ఈ కార్యక్రమంలో టెస్టులు చేయించుకోవాలని డాక్టర్ అరవింద్ మండలంలోని మహిళలకు విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాతీయంగా న్యాయ శాస్త్ర పాత్ర ప్రతిష్టాత్మకమైనది

- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి





నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 19 (ప్రజా జ్యోతి) డిచ్పల్లి తెలంగాణ యూనివర్సిటీలో లా కాలేజీలో శుక్రవారం యునైటెడ్ స్టేట్స్ ఇమ్మిగ్రేషన్ సిస్టం అండ్ ప్రైవేట్ ఇంటర్నేషనల్ లా అనే అంశంపై విస్తృత ఉపన్యాసాన్ని డాక్టర్ జెట్లింగ్ ఎల్లోసా ఆధ్వర్యంలో నిర్వహించినారు.ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏం యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ స్థాయి ఉన్నతమైన లక్ష్యాలతో మహోన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వక్తలు గ్రామీణ స్థాయి నుండి జీవితాన్ని ప్రారంభించి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం మన అందరికీ గొప్ప ప్రేరణగా నిలిచినారన్నారు.తెలంగాణ విశ్వవిద్యాలయ విద్యార్థులు మహోన్నతంగా ఎదగాలన్నారు. న్యాయ శాస్త్రానికి అంతర్జాతీయంగా గొప్ప గుర్తింపు ఉందని గుర్తు చేసినారు. ప్రధాన వక్తగా డా శ్రీనివాస్ రావు కావేటి,సోలిసిటర్ ఇంగ్లాండ్ మరియు వాల్స్ (న్యూ యర్క్, యునైటెడ్ స్టేట్స్) హాజరై విస్తృతంగా ఉపన్యసించినారు. అంతర్జాతీయంగా భారతీయులకు న్యాయవిభాగంలో గొప్ప గుర్తింపు ఉందన్నారు. ఇటీవల అంతర్జాతీయంగా సాఫ్ట్వేర్ రంగంలో అత్యధిక విడాకులు జరుగుతున్నాయన్నారు. అన్ని రకాల వృత్తుల వారు అంతర్జాతీయంగా వలస వెళుతున్నారన్నారు. వలసల కారణంగా అనేక వివాదాలు తలెత్తుతున్నాయి అన్నారు. వాటిని పరిష్కరించడానికి న్యాయ శాస్త్ర అవగాహన విస్తృతంగా ఉండాలన్నారు.ప్రపంచవ్యాప్తంగా రూల్ ఆఫ్ లా అమలు జరగడంలేదన్నారు.గ్లోబల్ ఇఆర్టి సొల్యూషన్స్ డైరెక్టర్ డా.ఉత్తం మాట్లాడుతూ అంతర్జాతీయంగా అనేకమందికి ప్లేస్మెంట్ అవకాశం ఉందన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసన్న రాణి, హెడ్ అండ్ ప్రిన్సిపల్, డాక్టర్ బి. స్రవంతి, బిఓఎస్, డాక్టర్ ఎం. నాగజ్యోతి, లా ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ పరిశీలన

- ఎంపీడీఓ రాజ శ్రీనివాస్





కమ్మర్ పల్లి సెప్టెంబర్ 19,ప్రజా జ్యోతి. కమ్మర్ పల్లి మండలం లోని నాగపూర్ లో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని ఎంపీడీఓ రాజ శ్రీనివాస్ పర్యిలించారు. ఉపాధి హామీ నిధులతో మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణ ప్రగతిని చూసారు. అయన తో పాటు పంచాయతీ కార్యదర్శి కే సంధ్య, సిబ్బంది ఉన్నారు.

## ఆటలలో ప్రతిభను కనబరిచి విశ్వవిద్యాలయానికి గుర్తింపు తేవాలి

- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి



నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్, 19 (ప్రజా జ్యోతి)డిచ్పల్లి తెలంగాణ యూనివర్సిటీ అంతర కళాశాలల కబడ్డీ (పురుషుల) సెలెక్షన్స్ ను శుక్రవారం వర్సిటీ క్రీడా మైదానంలో ప్రారంభించామని డైరెక్టర్ స్పోర్ట్స్ డా. బాలకిషన్ తెలిపారు.ఈ సెలెక్షన్స్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రో. యం. యాదగిరి, అతిథులుగా వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ప్రవీణ్ మామిడాల, డా. పున్నయ్య, డైరెక్టర్ పి. ఆర్. ఓ. తదితరులు పాల్గొని సెలెక్షన్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి డాక్టర్ ప్రవీణ్ మామిడాల మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి ప్రతీ రోజూ క్రీడా మైదానం లో ప్రాక్టీస్ చేయాలని, క్రీడల ద్వారా వ్యక్తి పరిపూర్ణ వికాసం చెందుతారన్నారు.ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ ప్రో. ఎం. యాదగిరి మాట్లాడుతూ వర్సిటీ క్రీడలను క్రీడా కారులను ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో క్రీడలకున్న ప్రాధాన్యతలను గుర్తించివర్సిటీ క్రీడా విభాగంలో సౌకర్యాల బలోపేతానికి కృషి చేస్తున్నామని చెప్పారు.క్రీడాకారులు ప్రతిరోజు ప్రాక్టీస్ చేస్తూ నైపుణ్యతను పెంపొందించుకోవాలన్నారు. ఇందులో సెలెక్టైన క్రీడాకారులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ టోర్నమెంట్ 2025 రాణి చెన్నమ్మ యూనివర్సిటీ బెల్గావి కర్ణాటక లో 4 నుండి 7 అక్టోబర్ 2025 లో పాల్గొని సువర్ణ అవకాశం ఉంటుందన్నారు. కావున మంచి ప్రతిభ ప్రదర్శించి యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతులను పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు, డా. బి. బలమని, అనిల్ కుమార్, మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్. బి. ఆర్. నేత నరేశ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల కాంగ్రెస్ కమిటీ ఎన్నిక





రామారెడ్డి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)రామారెడ్డి మండల కాంగ్రెస్ నేతలు కార్యవర్గాన్ని శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు రామారెడ్డి మండల అధ్యక్షుడు మొగుళ్ళ ప్రవీణ్ గౌడ్ అధ్యక్షతన, గ్రామ అధ్యక్షుల సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షులు గా శ్రీనివాస్ రెడ్డి నారెడ్డి, ల్యాగల ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శిగా ఎండి. రావుఫ్, కార్యదర్శి గా అటికెల కిషన్ యాదవ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు లక్కాకుల రాజశేఖర్ ,ముఖ్య సలహాదారులుగా తూర్పు రాజు, రంగు రవీందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి నా రెడ్డి,పిప్పరి లింగం, వెంకట్ స్వామి, అరవింద్ గౌడ్, కిషన్ గౌడ్,ఠాగూర్, విజయ్ సింగ్,లను ఎన్నుకోవడం జరిగింది.

# బీర్కూరు మండలంలో వరి పంట పరిశీలన

బిర్కూర్: మండలంలోని బిర్కూర్, భైరాపూర్ గ్రామాలు



ప్రజా జ్యోతి బీర్కూర్ సెప్టెంబర్19.వరి పంట పొలాలను శుక్రవారం ఎడిఎ అరుణ పరిశీలించారు. ఈ సందర్భంగా పంట లకు ఎండాకు తెగులు సోకిందని గుర్తించి రైతు లకు పలు సూచనలు చేశారు. పిలకలు తొడిగె దశలో ఆకులపై పసుపు రంగు మచ్చలు ఏర్పడి, వీటి చుట్టూ డాగు మచ్చలుగా మొదలై అంచుల వెంబడి మట్టల వరకు వ్యాపిస్తాయని తెలిపారు. పసుపు పచ్చ జిగురువంటి బ్యాక్టీరియా ఎండ వేడిమికి గట్టిపడి చిన్న చిన్న వుండలుగా ఏర్పడ తాయన్నారు. నివారణకు నత్రజని ఎరువులను వేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలని, పొలం నుంచి నీటిని తీసి వేయాలన్నారు. ప్లాంటోమైసిన్ 0.2గ్రా ంకాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అగ్రిమైసిన్ 0.4గ్రా.ంకాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా.లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.

# సాగు కష్టాల్లో కౌలు రైతులు

- సోయా.. మక్కజొన్న పంటలు వానలతో నష్టపోయాయి
- వరి సాగుపై కూడా తీవ్ర ప్రభావం - ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్













రాజంపేట, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) ఆరుగాలం కష్టించి పంటల సాగు చేస్తున్న కౌలు రైతులు వరుస వర్షాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోయా, మక్కజొన్న పంటలు ప్రగతి దశలో ఉండగానే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నేలకొరిగి నష్టపోయాయి. పెట్టుబడి మొత్తంగా పోయిందంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజంపేట మండలంలోని పలు గ్రామాల్లో సోయా సాగుతో పాటు మక్కజొన్న సాగు అధికంగా జరిగింది. అయితే ప్రస్తుత వర్షాల కారణంగా ఇరుపంటలు నీటమునిగిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఇక వరి సాగుపై కూడా భారీ వర్షాల ప్రభావం తీవ్రంగా ఉంది. పొలాలు నీటమునగడంతో వరి పంట తడిసి ముద్దవ్వగా, ధాన్యం పొట్టపగిలే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతు నాయకులు మాట్లాడుతూ %-% ఇప్పటికే ఎరువుల కొరత సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఇప్పుడు వరుస వర్షాల కారణంగా మరింత దెబ్బతిన్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతుల్లో భయం నెలకొంది. కామారెడ్డి జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించడంతో పలు మండలాల్లో పంట భూములు నీటమునిగాయి. రైతులు తెలిపారు %-% ఒక ఎకరా వరి సాగుకు కనీసం రూ.25 వేల ఖర్చు అవుతుందని, మక్కజొన్న సాగుకు రూ.22 వేల వరకు, పత్తి సాగుకు రూ.20 వేల వరకు, సోయా సాగుకు రూ.18 వేల వరకు వ్యయం అవుతుందని. కానీ వరుస వర్షాలతో పెట్టుబడి మొత్తం మట్టిలో కలిసిపోయిందని వారు ఆవేదన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో కౌలు రైతులను కూడా ప్రభుత్వం గుర్తించి, ఒక్కో ఎకరాకు కనీసం రూ.30 వేల నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాజంపేట మండల వ్యవసాయ అధికారిని శృతి మాట్లాడుతూ %-% రాజంపేట మండల పరిధిలోని 18 గ్రామాల్లో పంట నష్టం వివరాలను సేకరించామని, ఇప్పటివరకు 14,680 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని తెలిపారు.

# ఎకరాకు పదివేలు చెల్లించాలి

- వంతెన మరమ్మత్‌లు పూర్తి చేసి రవాణా సౌకర్యం కల్పించాలి
- జిల్లా కలెక్టర్‌ను కలిసి కోరిన మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి





**మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 19 :** మెదక్ నుండి మక్తా భూపతి పూర్ కు వెళ్ళే బ్రిడ్జి వంతెన మరమ్మతులు పూర్తి చేసి రవాణాకు అంతరాయం లేకుండా చూడాలని మాజీ ఎమ్మెల్యే జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పద్మదేవేందర్ రెడ్డి కలెక్టర్ ను కోరారు.పొలాలలో ఇసుక మేటలతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేలు నష్ట పరిహారం చెల్లించాలనీ డిమాండ్ చేసిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి శుక్రవారం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాయినిపల్లి ప్రాజెక్టు కింద కొట్టుకపోయిన కాలువల మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలనీ నాయకులు, రైతులతో కలసి కలెక్టర్ ను కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ జిల్లాలో గత నెలలో కురిసిన భారీ వర్షాలకు పంట పొలాలలో ఇసుక మేటలతో పొలాలు పంట పండించుకోలే కుండా ఉన్నాయి, కాబట్టి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం కింద ఎకరాకు రూ. 10 వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మెదక్ నుండి మక్త భూపతిపూర్ వెళ్లే దారిలో పుష్పల వాగు వంతెన పరిసరాలు కోతకు గురై 23 రోజులుగా 7 గ్రామలకు రాకపోకలు నిలిచిపోయా యనీ పేర్కొన్నారు.ఆ గ్రామల ప్రజలు మెదక్ కు రావాలంటే మూడు రెట్లు ఎక్కువ ప్రయాణం చేయాల్సివస్తుంది. అదే కాకుండా ఈ గ్రామాల నుండి కూరగాయలు రైతులు, కూలీలు, ప్రైవేట్ ఉద్యోగులు, ప్రజలు అను నిత్యం వస్తుంటారు. కాబట్టి వీరికి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి త్వరితగతిన మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పార్టీ తరుపున ధర్నా కార్యక్రమం నిర్వహిస్థామని హెచ్చరించారు. రాయినిపల్లి ప్రాజెక్టు వద్ద నాలుగు పది హెచ్పి మోటర్లు ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూషన్ కెనాల్ కాల్వ ద్వారా రైతులకు సాగునీరు అందించాలని అన్నారు. లేకుంటే 2500 ఎకరాల పంటకు నష్టము వాటిల్లుతుందని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు. అంజ గౌడ్, పట్టణ పార్టీ.కన్వీనర్ మామిళ్ల. ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, భీమరి, కిషోర్, కో కన్వీనర్లు.కృష్ణ గౌడ్, లింగారెడ్డి, నాయకులు కిష్టయ్య, గట్టయ్య, ప్రభు రెడ్డి, సిద్దయ్య, షాకీర్, మోహన్ నాయక్, రవీందర్, బాలేష్, నాగమల్లు, శంకరయ్య, నాగరాజు, కండెల. రవి, ఎంబిపూర్. మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేవీ నవరాత్రుల ఉత్సవాలకు
# ఎమ్మెల్యే సునీత రెడ్డికి ఆహ్వానం

- తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్



**తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 19** దుర్గాదేవి నవరాత్రులలో భాగంగా తూప్రాన్ లోని మహంకాళి దేవాలయంలో ఈనెల 22 నుంచి నిర్వహించే నవరాత్రి ఉత్సవాలలో పూజా కార్యక్రమంలో పాల్గొనాలని నర్సాపురం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి దుర్గాభవాని సేవా సమితి నిర్వాహకులు ఆహ్వాన పత్రికను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా దేవీ నవరాత్రులు అమ్మవారి సన్నిధిలో అంగరంగ వైభవంగా జరుపుకొంటామని ఈ సందర్భంగా భక్తులు ప్రముఖులు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ వార్డ్ సభ్యులు దుర్గం రమేష్, మాజీ వైస్ ఎంపీపీ సిల్వేరు ఆంజనేయులు, బి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు వీరేశం, వి ఎల్ ఆర్ డ్రైవింగ్ స్కూల్ అధినేత పానగారు వెంకటేశం, మాజీ కో ఆప్షన్ సభ్యులు లాయక్, సీనియర్ నాయకులు మర్రి మహేందర్ రెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి, దుర్గ భవాని నిర్వాహకులు తాటి విట్టల్, బొడ్డు శ్రీహరి, నాగరాజ్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లలితా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు
# సహస్రాది చండీయాగ నిర్వాహకులు, శ్రీ లలితా సేవా

సమితి వ్యవస్థాపకులు: సోమయాజుల రవీంద్ర శర్మ



**తూప్రాన్ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 19** తూప్రాన్ మండలం వెంకటాపూర్ గ్రామంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను శ్రీ లలితా సేవా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీ లలితా పరమేశ్వరి దేవి ఆలయంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సోమయాజుల రవీంద్ర శర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు 11 రోజులపాటు 11 అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. 22వ తేదీన ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. కావున పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి ఉత్సవాలను తిలకించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన తెలియజేశారు.

# తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి






**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** తన 62 వ జన్మదినం పురస్కరించుకొని కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తన పుట్టినరోజును పురస్కరించుకొని వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆర్థిక అభివృద్ధి సాధించాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆశీర్వాదం ఎల్లప్పుడూ తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# మనోహరబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

- తప్పుడు రిజిస్టేషన్ చేశారు అంటూ ఆందోళన
- పెట్రోల్ పోసుకుని చనిపోత అంటూ ఆందోనల



**మనోహరాబాద్, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి)** మెదక్ జిల్లా మనోహరబాద్ తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత అన్యాయంగా లంచం తీసుకొని దొంగ రిజిస్టేషన్ చేసి తల్లిని రోడ్డుపాలు చేశారు. అంటూ బాధితుల ఆందోళన శనివారం, రంగంలోకి దిగినా పోలీసులు. మనోహరబాద్ మండల పరిధిలోనీ అగ్రహారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన గంగా మాధవి భర్త రాములు అనారోగ్యంతో చనిపోగా ఆమెకు కి ఇద్దరు కుమారులు ఉండగా పెద్ద కుమారుడు గౌరీ శంకర్ గతంలో చనిపోగా చిన్న కుమారుడు కుమార్ పని చేస్తున్న వద్ద గోడకులి చనిపోవడంతో కుమార్ పేరుమీద ఉన్న తల్లి మాధవి ప్రమేయం లేకుండా కోడలు పేరు మీద చేసాడని ఆందోళనకు దిగారు.తహసిల్దార్ వద్దకు వెళ్ళి ఆందోళన చేశారు.భర్త ఇద్దరు కుమారులు చనిపోగా ఒక్కదాన్ని అనాథగా మారాను అని శోకించారు.దీనితో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొంది.తహసిల్దార్ ఆంజనేయులు వివరణ కోరగా చట్ట ప్రకారం భర్త పేరు మీద ఉన్న ఆస్తిని అతను చనిపోతే భార్యకి చెందడం చట్టం కాబట్టి దీనికి ఎలాంటి వ్యతిరేకత రాలేదు కాబట్టి పలు మార్లు నోటీసులు జారీ చేసి ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో చట్టం ప్రకారం చేశానని తెలిపారు.

# ప్రణాళిక ప్రకారం ఓటరు జాబితాపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి





**మెదక్ (ప్రజాజ్యోతి) 19 సెప్టెంబర్ :** ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు.శుక్రవారం ఎన్నికల సంగం కార్యాలయం నుండి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో అదనపు సీఈఓ లోకేష్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం ఓటరు జాబితాపై స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటాతో పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. కేంద్ర ఎన్నికల సంగం సూచన మేరకు బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ, సూపర్ వైజర్లుతో క్రమం తప్పక సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ పూర్తి చేసేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు.ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సంగం మార్గదర్శకాల మేరకు ఈ నెల 24వ తేదీ వరకు స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవోలు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని
## సేవాపక్షం కార్యక్రమంలో జీడిపల్లి గ్రామంలో స్వచ్ఛభారత్
# కార్యక్రమం నిర్వహించిన బీజేపీ నాయకులు

- రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు తాజా మాజీ సర్పంచ్ అత్తి మల్లేష్ ముదిరాజ్



**మనోహరాబాద్, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి )** మండలం జీడిపల్లి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం,జీడిపల్లి గ్రామంలోని హనుమాన్ టెంపుల్ ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సేవాపక్షం జిల్లా కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్ గారు, మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ గారు, సేవా పక్షం మండల కన్వీనర్ కొల్తూరి నరేష్ గౌడ్ గారు, మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి గారు, మండల ప్రధాన కార్యదర్శి కరాట మల్లేష్ ముదిరాజు గారు, మండల ఉపాధ్యక్షులు చాకలి మల్లేష్,%వీ=ూూ% మండల అధ్యక్షులు మురళి,మండల నాయకులు మామిండ్ల ప్రణయ్, లింగం రమేష్, నరేష్ ముదిరాజ్, మ్యాదారబోయిన ప్రవీణ్, బుల్లెబోయిన గణేష్,నాగు ముదిరాజ్, నర్సు స్వామి,రజనీకాంత్, కర్రే కనకరాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో 13 ఏళ్ల బాలిక అదృశ్యం



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి.**సంగారెడ్డి జిల్లా బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ చిన్నారి అదృశ్యమైంది పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం, బొల్లారం బాలాజీనగర్‌కు చెందిన రాజన్ దాస్ కూతురు శివానీ కుమారి (13) సెప్టెంబర్ 18 సాయంత్రం తన తమ్ముడు, చెల్లెలుతో జరిగిన గొడవ అనంతరం ఇంటి నుండి వెళ్లిపోయిందని ఆ తర్వాత ఆమె ఇంటికి తిరిగి రాలేదు. శివానీ బొల్లారం ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. కుటుంబ సభ్యులు, స్థానికులు ఆమె కోసం బొల్లారం, మల్లంపేట్, బాచుపల్లి ప్రాంతాల్లో వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు బొల్లారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. చిన్నారి ఆచూకీ తెలిసిన వారు వెంటనే బొల్లారం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## బతుకమ్మ ఘాట్‌ను
# పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిరుపతి



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జిన్నారం మున్సిపల్ కేంద్రంలో బతుకమ్మ ఘాటును జిన్నారం కమిషనర్ తిరుపతి శుక్రవారం రోజు పరిశీలించారు. బతుకమ్మ ఘాట్ వద్ద శానిటేషన్, చెత్త తొలగింపు,విద్యుత్ దీపాల వ్యవస్థలపై ఆయన సమగ్రంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. పండుగకు వచ్చే మహిళలు, పిల్లలు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చూసుకోవాలని, ముఖ్యంగా ఘాట్ వద్ద శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

# విధి వక్రీకరించి “మంజునాథ్” కుటుంబం రోడ్డున పడడం బాధాకరం

- చిన్నారులకు విద్యాబుద్ధులు చెప్పిస్తాం
- బాధిత కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటాం
- ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ నేతలు
- డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి



**వర్గల్ ంసెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి)** విధి వక్రీకరించి “మంజునాథ్” కుటుంబం రోడ్డున పడడం దురదృష్టకరమని, అత్యంత బాధాకరమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వర్గల్ మండలం గౌరారం గ్రామంలో మృతి చెందిన మంజునాథ్ సంతానం నైనిక, అక్షయ్ లను శుక్రవారం పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే చిన్నారుల దీనస్థితిని కలెక్టర్ దృష్టికి తెచ్చి విద్యాబుద్ధులు చెప్పించేందుకు దృష్టి పెడతానని హామీ ఇచ్చారు. కాగా గ్రామానికి బ్రతుకుతెరువు నిమిత్తం వచ్చిన మంజునాథ్ ఆర్థిక ఇబ్బందులతో సతమతమై అనారోగ్యం బారిన పడి మృతి చెందగా, అప్పుల పాలైన భారతమ్మ, కవిత ఆత్మహత్య చేసుకోవడం తమను తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి దుస్థితి ఎవరికి రావద్దని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మంజునాథ్ తండ్రి కూడా మృతి చెందినట్లు తెలుస్తుండగా, ఆ ఇద్దరు చిన్నారుల్లో అనాధలనే భావన లేకుండా ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అంతేకాకుండా మానవతావాదులు ముందుకు వచ్చి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తరపున రూ 36 వేల ఆర్థిక సహాయం అందించగా, భవిష్యత్తులో చిన్నారులకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, గౌరారాం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా గౌడ్, ఎస్సీ సెల్ మండల శాఖ అధ్యక్షులు బోర్క నర్సింలు, కాంగ్రెస్ నేతలు తాళ్ళ భాను గౌడ్, కరుణాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, మహేష్ గౌడ్, భాస్కర్ గౌడ్, గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ కాలనీ రోడ్డు
# సమస్యను పరిష్కరించండి

- కాలనీ వాసులతో కలిసి

ఎమ్మెల్సీ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేసిన ఈర్ల రాజు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి సెప్టెంబర్ 19:** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని సిద్ధార్థ కాలనీ రోడ్డు సమస్యతో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి కి వినతి పత్రాన్ని ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఎమ్మెల్సీ ని కలిసిన వారిలో సిద్ధార్థ కాలనీ వాసులు రాజేష్, షణ్ముఖ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడలలో రాణించాలి

**- సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి) :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని వికారాబాద్ అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. శుక్రవారం వికారాబాద్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలలో అనంతగిరిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు అండర్ 14 ఖో-ఖో లో కాంస్య పతకాన్ని , అండర్ 17 ఖో-ఖో లో కాంస్య పథకాన్ని సాధించారని,అదేవిధం గా అండర్ 14 వాలీబాల్ లో కాంస్య పతకాన్ని, అండర్ 17 వాలీబాల్ లో రజత పతకాన్ని సాధించారని ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలో కూడా ముందుండాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భాగ్య, భాను తదితరులు పాల్గొన్నారు.


## కల్తీ అల్లం పేస్ట్ పట్టుకున్న టాస్క్ పోర్స్ పోలీసులు

**- 196 కిలోల అల్లం నిల్వల డబ్బాలు స్వాధీనం**
**- ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు**




**తాండూరు సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** ప్రజా ఆరోగ్యం దెబ్బతినే విదంగా కల్తీ అల్లం పేస్టు విక్రయిస్తున్న దుకాణంపై జిల్లా టాస్క్ పోర్స్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ట్యాస్ ఫోర్స్ ఇనుస్పెక్టర్ అన్వర్ పాష, బృందం తాండూరు లోని ఓ కిరాణా దుకాణంలో తనిఖీచేగా అసలు విషయం వెలుగులోకి వచ్చినట్టు చెప్పారు. స్వంత లాభర్జన కోసం తాండూర్ పట్టణంలోని మణికంఠ ఏజెన్సీస్ దుకాణం నిర్వాహకులు కల్తీ అల్లంపేస్ట్‌ను విక్రయిస్తు న్నట్లు గుర్తించిన జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేయడంతో అసలు విషయం వెలుగు లోకి వచ్చిందని వెల్లడించారు. ఇందుకు సంబందించిన ఇద్దరు వ్యక్తులను కూడ అరెస్ట్ చేసి ప్లాస్టిక్ డబ్బాలలో నిల్వ ఉంచిన సుమారు 196 కేజీల కల్తీ అల్లం పేస్ట్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నకిలీ ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


## విజయదశమి శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో జమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద సూరారం శ్రీ కట్టమైసమ్మ, శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం సభ్యులు మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ ఆహ్వానాన్ని స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శశాంక్, ఈవో కృష్ణమాచార్యులు, మాజీ కౌన్సిలర్ జయరాం, ఆరిఫ్, కే శంకర్, గంగారం, శ్రీనివాస్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో బతుకమ్మ వేడుక సందర్భంగా 1000 మంది మహిళలకు చీరల పంపిణీ

**- ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి స్కాలర్‌షిప్"**





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బతుకమ్మ పండుగ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట, రాజీవ్ గృహ కాల్వలో నల్లమల్లిస్ ఆదర్శ మహిళ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ శ్రీమతి. నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) నిర్వహించిన 1000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యతిథులుగా జకార్మిక మరియు గనుల శాఖామంత్రి వర్యులు డా బబ గడ్డం. వివేక్ వెంకట స్వామి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాల్ రెడ్డి రాం రెడ్డి మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, విశిష్ట గోల్డ్ & డైమండ్ అధినేత శ్రీ పల బట్ల ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థికి 5000 రూ.స్కాలర్ షిప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ట్రస్ట్ సభ్యులు కే. సరిత, శ్రీదేవి, అరుణ, రాధిక, అనంతలక్ష్మి, స్రవంతి, శశికళ, పల్లా శశికళ, విజయశ్రీ, అనిత, పద్మ, సరిత, వీణ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే నాయకులు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి) :** 129- సూరారం డివిజన్ షాపూర్ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన భారతం ప్రభావతి భర్త బి. వెంకట్ రావు, 125 - గాజుల రామారం డివిజన్ లో నివాసం ఉండే దూదేకుల ఖలీల్ తండ్రి జలీల్ లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు భారతం ప్రభావతి (1.10 లక్షలు),దూదేకుల ఖలీల్ (2.10 లక్షలు) లకు మంజూరు చేయించి చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, సమ్మయ్య యాదవ్, సుంకరి చందు, చిన్నా చౌదరి, శివా నాయక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రారంభమైన టిటిఎఫ్ హైదరాబాద్ ప్రీ-ఫెస్టివ్ ట్రావెల్ ట్రేడ్ చర్చలకు వేదికను సిద్ధం

**కొత్త గమ్యస్థానాలు, ప్రత్యేకమైన ప్యాకేజీలు ప్రదర్శన,ప్రముఖ టూరిజం బోర్డులు %ఇ% గ్లోబల్ డిఎంసిల నుంచి ప్రతినిధుల హాజరు**





**శేర్యలింగంపల్లి, సెప్టెంబర్19 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్ఐసిసి)లో శుక్రవారం టిటిఎఫ్ హైదరాబాద్ 2025 ప్రారంభమైంది. ఇది సెలవుల ప్రయాణ సీజన్‌ను శక్తి,ఉత్సాహంతో ప్రారంభించింది.రెండు రోజుల ప్రత్యేకమైన ఈ బి2బి ఈవెంట్ పండుగ,శీతాకాల సెలవుల సీజన్‌కు ముందే వచ్చింది.ఇది నెట్‌వర్కింగ్ , వ్యాపార అవకాశాలకు సకాలంలో వేదికను సృష్టిస్తుంది. భారతదేశపు సాంకేతిక కేంద్రంగా వెలుగొందుతున్న హైదరాబాద్,దేశీయ అంతర్జాతీయ ప్రయాణాలకు కీలకమైన మార్కెట్. దాని విస్తృత స్థాయి మౌలిక సదుపాయాలు, శక్తివంతమైన సంస్కృతి,తమ ఉనికిని విస్తృతం చేసుకోవాలనే లక్ష్యంతో ఉన్న పర్యాటక వ్యాపారాలకు ప్రధాన గమ్యస్థానంగా నిలుస్తుంది. ఈ సంవత్సరం,టిటిఎఫ్ హైదరాబాద్ 10కు పైగా భారతీయ రాష్ట్రాలు,యుటి ల నుండి పర్యాటక బోర్డులు, హోటళ్ళు, డిఎంసిలు, ఐదుకు పైగా దేశాల నుండి పార్టిసిపెంట్స్ మరియు 4000కు పైగా ట్రావెల్ ప్రొఫెషనల్స్ ను ఒకే చోటకు తీసుకువచ్చింది. ఈ కార్యక్రమం అధిక-ప్రభావ నెట్‌వర్కింగ్, అద్భుతమైన డీల్‌లకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తుంది, ఎందుకంటే ఇక్కడ ఎగ్జిబిటర్లు భారత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ప్యాకేజీలను ప్రదర్శిస్తున్నారు.టిటిఎఫ్ హైదరాబాద్ 2025 ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా గౌరవనీయులైన తెలంగాణ ప్రభుత్వ ప్రొహిబిషన్ %ఇ% ఎక్సైజ్, పర్యాటక %ఇ% సంస్కృతి మరియు పురావస్తు శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు హాజరుకాగా, గౌరవ అతిథిగా తెలంగాణ టూరిజం డైరెక్టర్ %ఇ% తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్,వల్లూరు క్రాంతి, ఐఎఎస్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఇతర ప్రయాణ పరిశ్రమ నాయకులు,అసోసియేషన్ అధిపతులు, మీడియా సభ్యులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ వేడుకలను టిటిఎఫ్ హైదరాబాద్ 2025లో తెలంగాణ పర్యాటక శాఖ లాంఛనంగా ప్రారంభించింది.ఈ కార్యక్రమం సెప్టెంబర్ 21 నుండి 30 వరకు తెలంగాణ అంతటా జరిగే ఉత్సాహభరితమైన ఉత్సవాల ప్రారంభాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమం వరంగల్‌లోని చారిత్రాత్మక 1000 స్తంభాల ఆలయంలో ప్రారంభించబడుతుంది.తెలంగాణ సాంస్కృతిక గుర్తింపుకు చిహ్నంగా జరుపుకునే బతుకమ్మ, సాంప్రదాయ పూల అలంకరణలు, జానపద ప్రదర్శనలు అన్ని వర్గాల మహిళల చురుకైన భాగస్వామ్యాన్ని ప్రదర్శిస్తుంది.ఈ కార్యక్రమం ద్వారా,తెలంగాణ పర్యాటక రంగం రాష్ట్ర గొప్ప వారసత్వాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకుంది,స్థానికులు,పర్యాటకులను పండుగ యొక్క ప్రత్యేక ఆకర్షణను అనుభవించడానికి ఆహ్వానిస్తోంది.

# తెలంగాణ రాష్టంలో పెద్ద పండుగ దసరాకి ముందే మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి



**- తెలంగాణ రాష్ట్రములో 2వ పీఆర్సీ అమలు చేయుట లేదు.**
**- దసరా పండుగను ఉద్దేశించి తాత్కాలిక భృతి రూ. 6000/- చెల్లించాలి.**
**- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్.**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రములో పెద్ద పండుగ బతుకమ్మ, దసరా కనుక ప్రతి నెలల కాకుండా తొందరగా వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ జయ్ రాజ్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణాలో బతుకమ్మ, దసరా పండుగలకు ప్రాధాన్యత ఉంది, తెలంగాణ గడ్డపై ఈ పండుగలు ముఖ్యంగా పేదలు, కార్మికులు చేసుకుంటారు అని అన్నారు. కనుక మున్సిపాల్లో పని చేసే పర్మినెంట్, ఔటసోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులందరికి తేదీ: 26.09.2025 లోపు వేతనాలు చెల్లించాలని వారు కోరారు. అలాగే దసరా పండుగ సందర్భంగా వేతనాల సవరణ జరగలేదు కనుక కార్మికవర్గానికి కనీసం తాత్కాలిక భృతి రూ. 6000/- ఇవ్వాలని వారు కోరారు. అదే విధంగా మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన బట్టలు, నూనె డబ్బలు, సబ్బులు, ఇతర పనిముట్లు ఇవ్వాలని వారు కోరారు.

శానిటేషన్ విభాగంలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలనీ, మలేరియా రంగంలో ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం భర్తీ చేయవలసిందిగా మనవి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలు జీతాలు ఇవ్వకపోతే కార్మికులు బ్రతికేదెలా....?

**- కుటుంబాన్ని పోషించుకోలేక అప్పుల పాలవుతున్నారు - మేడ్చల్ జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఎన్. శ్రీనివాస్**
**- మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు పారిశుధ్య కార్మికుల నిరసన**



**శామీర్ పేట్, సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి) :** మూడు నెలలుగా తమకు వేతనాలు రావడం లేదని దీంతో కుటుంబ పోషణ భారంగా మారిందని పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని మూడుచింతల పల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు శుక్రవారం నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు) మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్.శ్రీనివాస్ మాట్లాడుతూ.....మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించక పోవడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని వాపోయారు. మూడు నెలలుగా జీతాలు చెల్లించకుంటే కార్మికుల కుటుంబాల జీవనం ఎలా సాగుతుందని ప్రశ్నించారు. నిత్యం పారిశుద్ధ్యం చేపడుతూ స్వచ్ఛతకు కృషి చేస్తున్న తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన రేపు, మాపు అంటూ మూడు నెలలుగా కాలయాపన చేస్తున్నారన్నారు. జీతాలు లేక అవస్థలు పడుతున్నామని, ఏ నెల జీతం ఆ నెలే వచ్చేలా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షం లో సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉండే కృష్ణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్టిఘనాపూర్ గ్రామంలో ఆధాని వెలుగులు

**- ఎల్ఈడి బల్బులు అందజేసిన అదాని ఫౌండేషన్ ప్రతినిధులు**




**తాండూర్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం చిట్టిఘనాపూర్ గ్రామానికి కావాల్సిన ఎల్ ఈ డి బల్బులు గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి, స్థానిక ప్రధానోపా ధ్యాయుడు నర్సిరెడ్డిల సమక్షంలో అదాని ఫౌండేషన్ ప్రతినిధుల బృందం సభ్యులు నాగార్జున ఎల్ఈడి బల్బులను అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలకు కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించడం కోసం ఆదాని ఫౌండేషన్ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు. ఎల్ఈడి బల్బులను గ్రామంలో అమర్చడంతో ఆ గ్రామంలో చీకట్లు తొలగిపోయి కొత్త వెలుగును ఇస్తుందన్నారు. ఇకమీదట ఎలాంటి సమస్య ఉన్న ఆదాన్ని ఫౌండేషన్ ముందుండి నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు శాంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి శిరీష,కుర్వ రాజు,బస్సిరెడ్డి, ఘనపూర్ శేఖర్,,తిరుపతయ్య, కిష్టప్ప, శామప్ప,గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెట్టుకొమ్మ విరిగిపడి చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించిన ఎమ్మెల్యే బిఎంఆర్

**- చికిత్స ఖర్చుల నిమిత్తం 20వేల రూపాయల ఆర్థిక సాయం**
**- మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన**
**- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**

**బషీరాబాద్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** చెట్టుకొమ్మ విరిగిపడి చికిత్స పొందుతున్న విద్యార్థిని పరమాసించిన తాండూర్ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి బషీరాబాద్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణలో (ఎస్జిఎఫ్)స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు నిర్వహిస్తుండగా విద్యార్థి సుశాంత్ పై రావి చెట్టు కొమ్మ అకస్మాత్తుగా విరిగి తలపై పడి తలకు తీవ్ర గాయం కావడంతో హైదరాబాదులోని ఆలివ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని శుక్రవారం రోజు ఆస్పత్రికి వెళ్లి పరమాసించిన తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి. చికిత్స ఖర్చుల నిమిత్తం 20,000 రూపాయలు ఆర్థిక సాయం విద్యార్థి కుటుంబ సభ్యులకు అందించడంజరిగింది. సుశాంత్ కు మరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించిన ఎమ్మెల్యే బియ్యాన్ని మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీచర్స్, తదితరులు పాల్గొన్నారు

## తాగిన మైకంలో ఓ వ్యక్తిపై దాడి

**- కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించిన కరణ్ కోట్ పోలీసులు**



**తాండూర్ సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం చిట్టిఘనాపూర్ గ్రామానికి చెందిన ఈడిగి అంజయ్య గౌడ్ అనే వ్యక్తి పై దాడికి పాల్పడిన వ్యక్తిని కరెంటు పోలీసులు అరెస్టు చేసి తరలించినట్లు కరణ్ కోట్ ఎస్సై వినోద్ ఒక్కప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11న తన తండ్రి అంజయ్య గౌడ్ పెన్నా సిమెంట్ కర్మాగారం గేటు దగ్గర ఏర్పాటు చేసిన కిరాణా షాప్‌లో ఉండగా బెల్కటూరు గ్రామానికి చెందిన అడివప్ప అనే వ్యక్తి రాత్రి 9:30 గంటలకు సిగరెట్లు కావాలంటూ అడగడంతో కావలసిన సిగరెట్లు లేవని చెప్పినా వినిపించుకోకుండా తాగిన మైకంలో కర్రతో తన తండ్రిపై దాడి చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. గాయలకు గురైన అంజయ్య గౌడ్ కు వైద్య పరీక్షలు చేయించగా బలమైన గాయాలు అయినట్లు నిర్ధారణ కావడంతో ఈడిగి ప్రవీణ్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అడివప్ప అనే వ్యక్తిని రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.

## రేడియోల్ రింగ్ రోడ్డు వద్దు మా భూములు మాకే ముద్దు - బాధిత రైతులు





**పరిగి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి రేడియల్ రోడ్డును రైతులు వ్యతిరేకిస్తూ పరిగి మండలం రంగాపూర్ గ్రామంలో రైతు వేదిక దగ్గర రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు శంషాబాద్ నుంచి రావులపల్లి వరకు కొత్త రోడ్డు వద్దని ఇప్పటికే ఉన్న రహదారిని వెడల్పు చేస్తే సరిపోతుందన్నారు. ఈ మార్గంలోని పచ్చని అడవులు, హైదరాబాద్ కు ఆక్సిజన్ మంచినీటినీ అందిస్తున్నాయని గుర్తు చేశారు. ఇప్పటికే నేవీ రాడారును తెచ్చి పెట్టారని, రేడియల్ రోడ్డు అని రైతులకు ఇబ్బంది పెట్టవద్దని వేడుకొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా పై ప్రేమ ఉంటే అప్పా జంక్షన్ నుంచి కొడంగల్ వరకు ఆరు లైన్ల రోడ్డు వేసుకోండని రైతులు తెలిపారు.

## మధుయాష్కీ గౌడ్ పరామర్శించిన మద్ది కర్ణాకర్ రెడ్డి గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి ప్రతినిధి :** స్వల్ప అస్వస్థతతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ఈరోజు బంజారా హిల్స్ లోని వారి నివాసంలో కలిశారు వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మలూరి మాజీ సర్పంచ్ రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి చంపపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ కర్మన్ఘాట్ హనుమాన్ టెంపుల్ ధర్మకర్త పూల నాగరాజు అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.

## సరస్వతి ఆలయంలోశరన్నవరాత్రోత్సవా కరపత్రిక ఆవిష్కరణ

జగిత్యాల అర్బన్, సెప్టెంబర్19,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ లో కొలువై ఉన్న చదువుల తల్లి నూకపెల్లి పరిసర ప్రాంతాలను



కాపాడుతున్న కల్పవల్లి శ్రీ సరస్వతి మాత ఆలయంలో దసరా నవరాత్రులు 2025 సెప్టెంబర్22 సోమవారం నుండి 2025 అక్టోబర్02 గురువారం దసరా రోజు వరకు అమ్మవారి ఆలయంలో జరిగే విశేష పూజల సందర్భంగా నవరథోత్సవ కరపత్రిక శుక్రవారం రోజున ఆలయ కమిటీ వారిచే కరపత్రిక ఆవిష్కరించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నవరాత్రులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## జగిత్యాల శ్రీ ఎన్ఎస్వి జూనియర్ కళాశాల విద్యార్థి రాష్ట్ర స్థాయి ఎస్జీఫ్ అండర్ 19 కరాటే పోటీలకు ఎంపిక

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్స్ లో 69వ ఎస్జీఫ్ కరాటే ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలలో శ్రీ ఎన్ఎస్వి జూనియర్ కాలేజీ కి చెందిన ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి బి. సౌమిత్ రాజ్ కుమితే ( ఫైట్ ) – 40 కేజీ విభాగం లో ప్రతిభకనబర్చి ప్రథమ స్థానం లో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్ తెలిపారు.రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి ని శుక్రవారం రోజున కాలేజీ లో నిర్వహించిన



ప్రత్యేక కార్యక్రమంలో ఆర్కే గ్రూప్ అఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ యాద రామకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ పల్లెర్ల నరేష్, కరాటే కోచ్ మర్రిపెల్లి శ్రీనివాస్ అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

## ఎస్ఐ రాజేషుని శ్రీనివాస్ ని సత్కరించిన విశ్రాంత ఉద్యోగులు

జగిత్యాల టౌన్ , సెప్టెంబర్19, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని స్పెషల్ బ్రాంచ్ పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఎఎస్ఐ రాజేషుని శ్రీనివాస్ కి ఇండియన్ పోలీస్ మెడల్ వచ్చిన



సందర్భంగా మిత్రులు కైలాసం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు నూనె కుమార్ విశ్రాంత పోస్టల్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఘనంగా కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్, సెప్టెంబర్19, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలో ని చింతకుంట సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2025 సెప్టెంబర్19, భాద్రపద మాసం, శుక్ల పక్షం,శుక్రవారం త్రయోదశి పర్వదినం పురస్కరించుకొని, మాతలచే





అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.ఈ పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించారు.ఈ కార్యక్రమములలో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న వోడ్నాల శ్రీనివాస్ మహిళా సమితి సభ్యులు లత, సంధ్య గీత, రమాదేవి, భాగ్య, సుజాత పుష్ప లత గంగమ్మ అర్చకులు ప్రణయ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ దిగుబడిలో పరాగసంపర్కం ప్రధాన పాత్ర పోషిస్తుంది

### జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శ్యామ్ ప్రసాద్

కొడిమ్యాల,సెప్టెంబర్ 19,(ప్రజాజ్యోతి):
ఆయిల్ పామ్ దిగుబడిలో పరాగ సంపర్కం ప్రధాన పాత్ర పోషిస్తుందని డిహెచ్ఓ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ,లోహియా ఆయిల్ ఫామ్ కంపెనీ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల వయసున్న ఆయిల్ ఫామ్ తోటలలో పరాగసంపర్కం కోసం ఉపయోగపడే కీటకాలను విడుదల చేయడం జరిగింది.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2022-23 సంవత్సరంలో పెట్టిన ఆయిల్ ఫామ్ తోటల నుండి దిగుబడి తీసుకోడానికి ఎలైడోబియస్ కామెరూనికస్ అనే కీటకాలను విడుదల చేయాల్సి ఉంటుందని తెలిపారు.ఆయిల్ పామ్ లో ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయని,వాటిలో పరాగ సంపర్కం జరిపి పిందెలు కట్టడానికి ఈ కీటకాలు పుప్పొడిని ఆడ పూల వద్దకు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయని,తద్వారా పిందె కట్టే శాతం




పెరిగి నాణ్యమైన దిగుబడి 6 నెలలలో చేతికి అందుతుందని తెలిపారు.ప్రస్తుతం టన్ను ఆయిల్ పామ్ గెలల ధర రూ.19107 ఉందని, ప్రతి నెల ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. లోహియా ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ విజయ్ భరత్ మాట్లాడుతూ 3 సంవత్సరాల వయసున్న అన్ని తోటలలో ఈ కీటకాలు విడుదల చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో లోహియా జనరల్ మేనేజర్ మురళి,మండల వ్యవసాయ అధికారి జ్యోతి,ఉద్యాన విస్తరణ అధికారి అనిల్,రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలు మెరుగైన ఫలితాలు సాధనకు ప్రత్యేక దృష్టి సారించాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలి**
- **ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
- **ఇంటర్మీడియట్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), సెప్టెంబర్-19:
పెద్దపెల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ చదివి విద్యార్థులను మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంచాలని, ప్రతి విద్యార్థి పై లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్మీడియట్ శాఖ పై సంబంధిత అధికారులు, అన్ని ఇంటర్ విద్యా సంస్థల ప్రతినిధులుతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటు కాకుండా లెక్చరర్ గా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం





లు అప్రమత్తంగా ఉంటూ గమనించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులందరికీ తప్పనిసరిగా అపార్ కార్డు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటర్ సంస్థలో రెగ్యులర్ గా శనివారం యూ.డి.ఐ.సి వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు.మనం పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫలితాలు మెరుగ్గా వచ్చేలా లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. జూనియర్ కళాశాల కు విద్యార్థుల హాజరు రెగ్యులర్ నిధులు అందించిందని, ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ తన జూనియర్ కాలేజీలో చేపట్టాల్సిన మరమ్మత్తు, అభివృద్ధి పనుల జాబితా సిద్ధం చేయాలని అన్నారు. ప్రిన్సిపల్స్ తో సమన్వయం చేసుకుంటూ ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, టీజీ డబ్ల్యూఐడిసి ఈ ఈ అశోక్ కుమార్, పంచాయతీ రాజ్ ఈఈ గిరిష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు లో స్వస్థనారి స్వశక్తి పరివార్ మెడికల్ క్యాంపు

ఇల్లందకుంట,సెప్టెంబర్19 ( ప్రజాజ్యోతి ):
ఇల్లందకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సిరిసేడు లో స్వస్థనారిస్వశక్తి పరివార్ మెడికల్ క్యాంపు శుక్రవారం నిర్వహించారు.. స్పెషలిస్ట్ డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో బీపీ షుగర్ రక్తహీనత వంటి టెస్టులు చేసి మందులు అందించారు. ప్రతి మహిళ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,రక్తహీనత డెంగ్యూ మలేరియా వంటి టెస్టులకు పూర్తిస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇల్లందకుంటలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పి హెచ్ సి వైద్యులు డాక్టర్ తులసీదాస్, డాక్టర్ కళ్యాణ్ ,డాక్టర్




హిమజ, వైద్య సిబ్బంది శ్యామల, సత్య, బాలశౌరి, ఆశాలు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు..

## అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాలు

- సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా పోషణ మాసం ఉత్సవాలు
- తంగళ్ళపల్లి సూపర్వైజర్ సుస్మిత

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 19: (ప్రజా జ్యోతి)
పోషణ మాసం లో భాగంగా తంగళ్ళపల్లి మండలం నేరేళ్ల అంగన్వాడీ కేంద్రం లో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ సుస్మిత మాట్లాడుతూ ఈ నెల సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోషణ మాసం ఉత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు, జంక్ ఫుడ్ తగ్గించాలని,నూనె ఉప్పు, చక్కెర వాడకాన్ని తగ్గించాలని, పోష్టిక ఆహారాలను తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో ప్రైమరీ స్కూల్ హెడ్



మాస్టర్ ప్రభాకర్,అంగన్వాడీ టీచర్ పద్మ,ఆయా, తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు.%శ్రీ

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకమండలి స్టడీ టూర్



జమ్మికుంట, సెప్టెంబర్19 ( ప్రజాజ్యోతి):
జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు మిర్చి మార్కెట్ ను శుక్రవారం సందర్శించారు.. మార్కెట్ కమిటి ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ... గుంటూరు మార్కెట్ క్రయ విక్రయలను, రైతుల కొరకు కమిటి తీసుకునే అభివృద్ధి పనులను చంద్రకళ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ, శ్రీకాంత్ గ్రేడ్- %×××% వారి సిబ్బంది ని అడిగి తెలుసుకున్నామన్నారు... ఖరీఫ్ సీజన్ కి రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ కమిటి ఛైర్ పర్సన్ పుల్లూరి స్వప్న %-% సదానందం , వైస్- చైర్మన్ ఎర్రం. సతీష్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు. దీక్షిత్, సూర్య, శ్రీపతి రెడ్డి, సదానందం, శ్రీనివాస్, సునీల్, సతీష్,రాజేశ్వర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, రషీద్ పాషా, శ్రీకాంత్ రెడ్డి, తిరుపతి, శ్యాం గార్లు మార్కెట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, సెప్టెంబర్19, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణ పదవ వార్డు లింగంపేట మాజీ కౌన్సిలర్ సిరికొండ భారతి అత్తమ్మ, రాజయ్య తల్లి లస్మవ్వ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను



పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వీరి వెంట మాజీ ఎంపిటిసి తురగ రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ నర్సయ్యా,చిరంజీవి,మహేష్,కిషోర్,రాజేందర్,గంగారం, గణేష్,రాకేష్,రాము,ప్రణయ్,లింగన్న,తదితరులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

చొప్పదండి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన రాగంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిందర్, ఉపాధ్యాయులు బిజిలి కనకయ్య, విజయలక్ష్మి, సాయన్నలను శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు శాలువాతో సన్మానించి అభినందనలు



తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యమ కవి, గాయకుడు, మావురాల ఎల్లమ్మ ఫేమ్ గసికంటి కుమార్ మాట్లాడుతూ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం రాగంపేట ఉపాధ్యాయులకు రావడం చాలా సంతోషకరమని అన్నారు. విద్యార్థులు గురువుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని, చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని సాధన చేసి నేర్చుకుంటే కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లుగా ఉన్నత స్థాయిలో ఉంటారని అన్నారు. ఉపాధ్యాయుడు కనకయ్య చెప్పే నూతన ఒరవడి విద్యా విధానం, ఆటపాటలతో ఆడుతూ పాడుతూ విద్యార్థులకు బోధించే విధానం విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందన్నారు.ప్రధానోపాధ్యాయులు రవీందర్, సాయన్న గత 16 సంవత్సరాల నుండి రాగంపేట పాఠశాలలో పనిచేయడం విద్యార్థుల అదృష్టం అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ రమణ సాయి,అరేపెల్లి అంజయ్య,దీకొండ సంపత్,శిరావెల్లి శేఖర్, బొనగిరి కుమార్,గసికంటి గణేష్ ,బొల్లి మహేష్,దారా అంజిబాబు,దీకొండ సాగర్, కూటికల మహేష్,దీకొండ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల ఉత్సవ సన్నాహాలు నాగారం లో సందడి వాతావరణం

కొనరావుపేట: సెప్టెంబర్.19(ప్రజా జ్యోతి)
దేవి నవరాత్రుల ఉత్సవం సందర్భంగా కోనరావుపేట మండలం నాగారం గ్రామం లో పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది.
గ్రామంలోని హిందూ ఉత్సవ సమితి, యూత్ అసోసియేషన్



ఆధ్వర్యంలో అమ్మవారి మండపం విశేషంగా అలంకరించరూ ఆకర్షణీయమైన గోపురాలు, రంగురంగుల బట్టలతో కట్టిన ఆర్టిఫిషియల్ స్ట్రక్చర్లు, ఎలక్ట్రిక్ లైటింగ్,పూలతో చేసిన డెకరేషన్లు గ్రామస్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి.
ప్రతి సంవత్సరం కంటే ఈసారి మరింత విశాలంగా,శ్రద్ధగా మండపం ముస్తాబవుతుండటంతో గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఈ మండపాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఆసక్తిగా తరలి వస్తున్నారు.
పండుగ ప్రారంభానికి ముందే యువతీ యువకులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ,రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారు. అమ్మవారి దర్బార్ సాక్షిగా ప్రత్యేక పూజలు,హోమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు
గ్రామమంతా భక్తి శ్రద్ధలతో నిండిపోతూ,నవరాత్రుల ఉత్సవం భక్తులను, సందర్శకులను ఆకట్టుకునేలా నాగారం గ్రామంలో భారీ ఏర్పాట్లు కోనసాగుతున్నాయి.

## కాంగ్రెస్ పాలనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం మట్టా దయానంద్

సత్తుపల్లి సెప్టెంబర్19(ప్రజా జ్యోతి)
కాంగ్రెస్ పాలనతోనే పట్టణాలు,గ్రామాలు, నిరుపేదలు అభివృద్ధి చెందుతారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఆడిటోరియం పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని విద్యా బోధన, విద్యార్థుల సౌకర్యాలు, ఏమైనా లోటు పాటులు ఉన్నాయా అని చిన్నారులను అడిగి తెలుసుకున్నారు. దగ్గర్లో ఉన్న బీసీ హాస్టల్ సందర్శించి వంటలను



పరిశీలించారు. పట్టణంలోని ద్వారకాపురి కాలనీలో ప్రజా సమస్యల వేదికకు ఆయన హాజరు అవ్వగా, ప్రజలు అనేక సమస్యలతో వినతి పత్రాన్ని అందజేశారు. డ్రైనేజీ సమస్య,ఇంటిపై 33 కె.వి విద్యుత్ లైన్, డ్రైనేజీ, పరిశుభ్రత,కరెంటు స్తంభాలు కొరత ఉండటంతో ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పాలన ఏర్పడిన తర్వాత విద్యార్థులకు కాస్మోటిక్,డైట్ చార్జీల పెంచి వారి యోగక్షేమాలు చూసింది ఒక్క రేవంత్ రెడ్డి మాత్రమేనని అన్నారు. గత బి.ఆర్.ఎస్ పాలనలో పేరుకుపోయిన సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తానని, ప్రతి ఒక్కరికి సంక్షేమం అందే విధంగా చర్యలు తీసుకుంటానని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేరుతున్నాయని అన్నారు. ఇండ్ల స్థలాల సమస్య ఉన్నదని ఆయనకు తెలుపుగా త్వరలో పరిష్కారం చూపుతానని, ప్రతి సమస్యను పరిశీలించి సమస్య లేని సత్తుపల్లిగా తీర్చిదిద్దుతానని అన్నారు. పేదల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని,ప్రతి ఒక్కరూ కి అండదండలుగా మేము ఉన్నామని పాలనలో రుజువు చేస్తున్నామని అన్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, ఉడతనేని అప్పారావు, నరుకుల్లా అప్పారావు, రవికుమార్, గఫార్,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు ఉన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూతనందించిన యస్.బి.ఐ.టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక రోడ్డు ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి ఈ. వీరభద్ర సుజిత్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. గత మే నెలలో వరంగల్ క్రాస్ రోడ్ నందు జరిగిన ప్రమాదంలో సుజిత్



తండ్రి శంకర్రావు మృతి చెందటంతో విద్యార్థి చదువులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును శుక్రవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఓదార్చి, కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని తెలియజేశారు. ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యాన్ని ఇవ్వడానికి ఇటువంటి ఆలోచన చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలు తనిఖీ చేసిన ఎమ్మార్వో రమేష్.

కారేపల్లి, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల పరిధిలోని ఉసిరి కాయలపల్లి (శాంతి నగరం) గిరిజన ఆశ్రమ పాఠశాలను సింగరేణి ఎమ్మార్వో ఏ. రమేష్ గురువారం ఆకస్మికంగా తనకి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన వంటగదిని, స్టోర్ రూమ్, భోజనశాలను, వండిన వంటలను క్షుణ్ణంగా తనిఖీ చేసి స్టోర్ రూమ్ రికార్డును పరిశీలించారు.




అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది. ఆరోగ్యకరమైన, శ్రేష్టమైన భోజనం అందిస్తుంది. మీరు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధుబాబు స్ఫూర్తితో గంగారంలో వెలుగులు

### 450 వీధిలైట్లను ఏర్పాటు చేసిన మధుబాబు



సత్తుపల్లి సెప్టెంబర్19(ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గ్రామ ప్రజల ఆరాధ్య దైవం, సేవా కార్యక్రమాలు ముందు ఉండి, ప్రజలకు అండ దండలుగా, ప్రజలందరికీ నేనున్నాను అనే నినాదంతో గ్రామాన్ని ఆదర్శవంత పాలనలో నడిపిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధు బాబు) వారి చేసే సేవలు గ్రామంలో ప్రతి ఒక్కరు చెప్పుకోకుండా ఉండలేరని, ప్రతి ఒక్కరి నోట దాసరి సేవలు అనే మాటతోటి గ్రామ పాలన చేస్తున్నారు. గ్రామంలో గట్టు బజార్,చాకలి బజార్,చిన్న సెంటర్,తూర్పు బజారు, పాత హరిజనవాడ,యాదవ బజార్,నాచారం రోడ్డు, జలగం నగర్1,జలగం నగర్2, గురుభట్లగూడెం రోడ్డు,మసీదు రోడ్డు,ప్రకాష్ నగర్ కాలనీ, ఊరు మొత్తం ఎక్కడ కరెంటు లైట్లు లేని ప్రతిచోట గుర్తించి,ప్రజలకు చేయూతగా ఉండేందుకు సొంత ఖర్చులతో, కరెంటు స్తంభాలు వేయించి, ప్రతి ఒక్క కరెంటు స్తంభానికి వీధిలైట్లను ఏర్పాటు చేసి వారి ఖ్యాతిని చాటుకున్నారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ వర్షాకాలవరీత్యా ప్రజల ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతోనే,యూత్ సభ్యులకు పూర్తి ఎంక్వయిరీ చేయమని చెప్పటంతో గ్రామం మొత్తం 450 వీధి దీపాలు అవసరమవుతాయని చెప్పటంతో, ఆయనే స్వయంగా సొంత డబ్బులు తోటి పూర్తిగా వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని,ఏ ఆపద వచ్చిన ప్రజల కోసం ముందుంటానని, మా దాసరి కుటుంబం గ్రామం ఏర్పడిన నాటి నుండే గంగారానికి ఎనలేని సేవలు చేస్తున్నారని, అదే స్ఫూర్తితో పేద ప్రజలకు,నిరుపేదలకు, గ్రామ అభివృద్ధి కొరకు సేవ చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఉన్నారు.

## పివైఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

కొత్తగూడెం, సెప్టెంబర్ 19(ప్రజాజ్యోతి):
ఈనెల 25,26న సూర్యపేటలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్రస్థాయి



శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్షిక రవి,జిల్లా అధ్యక్షులు చింత నరసింహారావులు పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం జరిగిన ముఖ్య సమావేశంలో వారు ప్రసంగిస్తూ ఈ దేశ భవిష్యత్తు యువత మీదనే ఆధారపడి ఉందని నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టాలలో మార్పుల వలన నిరుద్యోగం పెరిగిపోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు అన్నారు చదువుకున్న చదువులకు ఉద్యోగాలు లేఖ రాత్రింబవళ్లు కష్టపడి కనిపించిన తల్లిదండ్రులకు కనీసం బుబువ్వ కూడా పెట్టలేని పరిస్థితి ఏర్పడిందని మరోపక్క ఏఐ పేరుతో ఉన్న ఉద్యోగాలను కూడా తీసివేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే యువతరం అవతరమా ఇది అదన కదిరినము అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని హిందూ మతోన్మాదం పేరుతో యువతను రెచ్చగొడుతూ ఉద్యోగాలు ఇవ్వకుండా కులం మతం మత్తులో మద్యం డ్రగ్స్ మత్తులో యువతను పెంచి పోషిస్తున్నారని వారన్నారు. కావున ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతరంగం మీదనే ఉన్నదని అలాంటి యువతరం ముందుకు రావాలని వారి రాజకీయ చైతన్యం కోసం దేశంలో జరుగుతున్న మార్పులపై ఈ నెల 25 26న సూర్యాపేట జిల్లా కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని వారు అన్నారు ఈ రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యవక్తలుగా నిర్మాణం పరిమిధానం బండారు ఐలయ్య ,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మార్క్సిస్ట్ మాహోపాధ్యాయులు కామ్రేడ్ ఆవునూరి మధు,నిరుద్యోగ సమస్య మన కర్తవ్యం గౌని ఐలయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మతం ఫాసిజం అంబటి నాగయ్య టీవీవి రాష్ట్ర అధ్యక్షులు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు జేవీ చలపతిరావు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, పాల్గొని బోధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు రావు ఉపేందర్ రావు, నోముల భానుచందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం సీనియర్ ఫుట్ బాల్ జట్టు ఎంపికలు

కొత్తగూడెం,సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):
తెలంగాణ ఫుట్ బాల్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ ఫుట్ బాల్ క్రీడాకారుల 5 మంది కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 21వ తారీకు మధ్యాహ్నం 2:30 గంటలకు కొత్తగూడెం స్థానిక ప్రకాశం స్టేడియంలో ఉమ్మడి జిల్లా సీనియర్ ఫుట్ బాల్ జట్టును ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఉమ్మడి జిల్లా జట్టును ఎంపిక చేసి మహబూబ్ నగర్ లో ఈనెల 25 నుండి 28 వరకు రాష్ట్రస్థాయి సీనియర్ ఫుట్ బాల్ పోటీలకు పంపనున్నారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా ఫుట్ బాల్ క్రీడాకారులు పాల్గొనాలి అనుకున్న వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, డేట్ అఫ్ బర్త్, 2 పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకుని రావాల్సిందిగా తెలిపారు. సెల్ నెంబర్లు 9849418849,994944655,9441236384. సంప్రదించగలరు అని ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

- **జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ**
- **బోరు నీటి నమూనాలు సేకరించి పరీక్షల కోసం ల్యాబ్ కు తరలింపు**
- **టాయిలెట్లు మరుగుదొడ్లను పాఠశాలకు అప్పగించిన కాంట్రాక్టర్**
- **పాఠశాలలో పర్మినెంట్ గా ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలి తల్లిదండ్రుల**


చంద్రుగొండ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి
ప్రజా జ్యోతి దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన " కలుషిత నీటిని తాగి అవస్థ పడుతున్న విద్యార్థులు "అనే కథనానికి అధికారులు వెంటనే స్పందించారు. శుక్రవారం చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని చేతిపంపు నీరు, బోరు మోటర్ నీటిని అధికారులు సేకరించి ల్యాబ్ కు పంపించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైప్ లైన్ కాంక్రీట్ నిర్మాణాల వల్ల పాక్షికంగా దెబ్బతినడంతో వాటిని వెంటనే పునరుద్ధించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మిషన్ భగీరథ నీళ్లు పాఠశాలలో మూడు పైపులైన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టాయిలెట్లు మరుగుదొడ్ల నిర్మాణం వల్ల పైపులు పాక్షికంగా దెబ్బతిన్నాయని వాటిని వెంటనే పునర్దిస్తామన్నారు. అలాగే పాఠశాలలో ఉన్న చేతి పంపు నీరు, అలాగే బోర్ నీటిని



వాటర్ పరీక్షల కోసం నమూనాలు సేకరించి ల్యాబ్ పంపించడం జరిగిందన్నారు. అలాగే నూతనంగా నిర్మించిన టాయిలెట్లు, మరుగుదొడ్లను, సదర్ కాంట్రాక్టర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏం ఉప్పల్ రెడ్డి కి అప్పగించారు. దీంతో విద్యార్థులకు టాయిలెట్, మరుగుదొడ్ల, సమస్య పూర్తిగా పరిష్కారం అయింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజా జ్యోతి దినపత్రికకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషిచేసిన ప్రజా జ్యోతి యాజమాన్యానికి అలాగే మండల రిపోర్టర్ కి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ... పాఠశాలలో ముఖ్యంగా మంచినీటి సమస్య ఉందన్నారు. పాఠశాలలో ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొస్తే విద్యార్థులందరికీ నీటి కష్టాలు తీరుతాయి అన్నారు. కావున అధికారులు ఎమ్మెల్యే స్పందన స్పందించి ఆర్వో ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు.

## నూతన తహాసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ అనూష

ఆళ్ళపల్లి. సెప్టెంబర్19.ప్రజాజ్యోతి
ఆళ్ళపల్లి నూతన తహశీల్దార్ గా సిహెచ్ అనూష బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఆళ్ళపల్లి మండల తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ బదిలీపై ఖమ్మం జిల్లా వెళ్లడంతో నూతన తహశీల్దార్ గా అదే మండలంలో డీటీగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ అనూష ను తాసిల్దార్ గా నియమిస్తున్నట్లు కలెక్టర్ ఆఫీస్ నుంచి ఉత్తర్వులు వెలువడినాయి అని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి చెందిన రైతుల, వివిధ పథకాల లబ్ధిదారులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా వచ్చి తహశీల్దార్ కార్యాలయంలో కలవాలని మధ్య దళారుల ప్రమేయం లేకుండా కార్యాలయనికి



## వలస వ్యాపారులను నియంత్రించాలని సిఐ కు వినతి

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:
పట్టణంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస వ్యాపారులను నియంత్రించాలని, ఫుట్ పాత్ లను ఆక్రమించి దుప్పట్లు, రగ్గులు, చలి కోట్లు, దుస్తులు మొదలైనవి విక్రయిస్తూ, రాత్రివేళ దొంగతనాలకు పాల్పడుతూ తమ దందా సాగిస్తున్నారని పట్టణ



సిఐ నాగరాజుకు స్థానిక పౌరులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్టాండ్, కార్ స్టాండ్, ఆటో స్టాండ్, అంబేద్కర్ సెంటర్ వంటి ప్రాంతాల్లో అక్రమ వ్యాపారాలు నిర్వహించడానికి సహకరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చి వ్యాపారం ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వారిని వెంటనే పంపివేసి భద్రాచలం పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్, యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ బాబు, సామాజిక ఉద్యమ నాయకులు అలవాల రాజా, వికలాంగుల సంఘం అధ్యక్షులు ఉటుకూరి సాయిరామ్, మహాజన మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, పరివర్తన యశోద ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

## బోధనెల్లి లో వైద్య శిబిరం

చర్ల, సెప్టెంబర్ 19:(ప్రజా జ్యోతి ):
చర్ల మండలంలో శుక్రవారం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బోధనెల్లి గ్రామంలో డాక్టర్ నగేష్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు .గ్రామంలో ఇంటింటికి రాపిడ్ ఫీవర్ సర్వే చేస్తూ డ్రై డే కార్యక్రమాలు చేయించడం జరిగింది. ఈ సందర్భగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ జ్వరాలు వస్తే అశ్రద్ధ చెయ్యకుండా పి హెచ్ సి



రావాలి అని అన్ని పరీక్షలు కూడా అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవలని ఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని చెప్పడం జరిగింది. గర్భిణి స్త్రీలకు పరీక్షలు చేసారు జ్వరం తో బాధపడుతున్న ముగ్గురికి ఆర్ డి టి మలేరియా పరీక్షలు నిర్వహించగా పరిక్షలలో వారికి మలేరియా లేదని రావటంతో వారికి వచ్చినది మాములు జ్వరంగా నిర్ధారించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 32 మందికి సాధారణ వ్యాధులకు మందులు ఇచ్చారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్ మెడికల్ ఆఫీసర్, బాబురావు హెచ్ ఈ ఓ,సంధ్య ఎమ్ హెల్ హెచ్ పి, కవిత ఏ ఎన్ ఎమ్, వరప్రసాద్, హెల్త్ అసిస్టెంట్,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

## ఈవికే మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి వితరణ

### పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి వితరణ

కొత్తగూడెం, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి):
ఈవికే మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం పాత కొత్తగూడెం ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ చేశారు. స్వర్గీయ ఈసంపల్లి విజయ్ కుమార్ 70వ జయంతి సందర్భంగా వారి కుమారులు చంద్ర శేఖర్, పంచాయతీ కార్యదర్శి వంశీ కృష్ణ, కుమార్తె కృష్ణ వేణి 70 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో సతీమణి సరోజ, కుటుంబసభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## తుమ్మడిహట్టిపై హరీష్ అబద్ధాలు

మొదటిపేజీ తరువాయి..

దీనిపై అబద్ధపు లెక్క లు కట్టిన హరీష్ రవు తీరుపై మంత్రి మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావు చేసి న వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తుమ్మడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి రూ.35 వేల కోట్లు ఖర్చు అవుతుందని, 4.47 లక్షల ఎకరాలకు ఆయకట్టు అందుతుందని హరీష్ రావు చేసిన ప్రకటన అసత్యమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో హరీష్ రావు అంచనాలు ఎలా చెబుతారు? ఇది ఆయన అతితెలివి తేటలకు అద్దం పడుతున్నట్లే అని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హరీష్ రావు చేస్తున్న 35 వేల కోట్ల వ్యయం, 4.47 లక్షల ఎకరాల ఆయకట్టు-ప్రకటనలు అవాస్తవమని, ఇవి పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశ్యంతోనే చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం అంచనాలు సిద్ధం చేసిన వెంటనే అధికారికంగా ప్రకటిస్తుంది. కానీ హరీష్ రావు లాంటి నేతలు అసత్య ప్రచారం చేయడం తగదు. తెలంగాణ సమాజం ఇలాంటి వ్యాఖ్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి' అని మంత్రి హెచ్చరించారు. తన ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందని, ముఖ్యంగా రైతు సంక్షేమం పట్ల కట్టు-బడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. సాగునీరు, త్రాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల నిర్మాణాలను వేగవంతం చేస్తున్నామని ఆయన తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసమే..

మొదటిపేజీ తరువాయి..

హన్మకొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కడియం మాట్లాడుతూ బీఅర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో 36 మంది శాసన సభ్యులను పార్టీలో చేర్చుకొని అందులో ఇద్దరికీ మంత్రి పదవి కూడా ఇచ్చారని కడియం శ్రీహరి గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతో కలిసి పనిచేయడం ద్వారా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చుని కాంగ్రెస్‌తో నడవడం జరుగుతుందని కడియం క్లారిటీ ఇచ్చారు. గత పదిహేను సంవత్సరాలుగా స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గానికి జరిగిన అన్యాయాన్ని కొంతైనా పూడ్చవచ్చని కాంగ్రెస్‌తో పని చేస్తున్నానని, ఉపముఖ్యమంత్రిగా ఉన్నని రోజులు నియోజకవర్గంలో అడుగుపెట్టలేదని కడియం శ్రీహరి అన్నారు. కేసీఅర్ డిల్లీలో ఉన్న తనను పిలిచి ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చారని ఆయన తెలిపారు. రాజకీయ వ్యవస్థను కేసీఆర్ భ్రష్టు పట్టించారని కడియం శ్రీహరి ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో వివిధ పార్టీల నుంచి 36 మంది ఎమ్మెల్యేలను బీ అర్ఎస్‌లో చేర్చుకున్నారని అందులో శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డికి మంత్రిపదవులు ఇచ్చారని కడియం గుర్తు చేశారు. ఆనాడు కేసీఆర్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించారని ఎవరితో రాజీనామా చేయించలేదని తెలిపారు. సభ్యత్వం రద్దు కాలేదని కడియం అన్నారు. అధికారం కోల్పోయిన తరువాత ఫాం హౌస్‌కు పరిమితమైన కేసీఅర్‌కు ఇప్పుడు రాజకీయాలు గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. మీరు చేస్తే సంసారం.. మరొకరు చేస్తే వ్యభిచారమా అని ఘాటుగా స్పందించారు. కేసీఆర్ తెలంగాణాను ఆగమం చేశారని కడియం ఆరోపించారు. నేను రాజకీయాల్లో ఎవరికీ పాదాభివందనం చేయలేదని.. నీతి.. నిజాయితీతో రాజకీయాల్లో ప్రజల కోసం పని చేస్తున్నానని అన్నారు.పార్టీ మారారని బీఅర్ఎస్ సుప్రీం కోర్టుకు వెళ్లిందని కోర్టు మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పిందే తప్ప, సభ్యత్వాన్ని రద్దు చేయమని చెప్పలేదని కడియం శ్రీహరి అన్నారు. స్పీకర్ తనకు వివరణ ఇవ్వాలని నోటీస్ ఇచ్చారనీ వివరణ ఇచ్చే సమయంలో ఉందని కడియం చెప్పారు. ఏదీ ఏమైనా స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కడియం శ్రీహరి స్పష్టం చేశారు పార్టీ ఫిరాయింపులకు కడియం శ్రీహరి వ్యతిరేకమని, వ్యక్తిగతంగా ఫిరాయింపులను సమర్థించబోనని కడియం అన్నారు. కానీ నియోజకవర్గ ప్రజలు, అభివృద్ధి కోసం తప్పని పరిస్థితుల్లో పార్టీ మారాల్సి వస్తుందని కడియం చెప్పారు. నేను పార్టీలో ఉన్నాననే స్పీకర్ చెబుతానని కడియం చెప్పారు.మెడిసిన్ చదువుకొని కొంతమంది సభ్యత, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని కడియం మండిపడ్డారు. రాజకీయ విమర్శలు కాకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు. రాజకీయ విమర్శలు ఉండాలే కానీ వ్యక్తిగత విమర్శలు ఉండకూడదని పరోక్షంగా రాజయ్యకు చురకలంటించారు. నాకు బూతులు వచ్చు.. మాటలు వచ్చు, పుట్టింది అదే కాలనీలోనేనని కడియం అన్నారు. తాను మాట్లాడేందుకు సభ్యత, సంస్కారం అడ్డు వస్తుందని తెలిపారు. వాళ్ళ వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. 15 సంవత్సరాలు అధికారంలో ఉండి చిలిపి పనులు, దళిత బంధు, బి ఫాం అమ్ముకున్న వ్యక్తులతో విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాజయ్యపై మండిపడ్డారు.స్టేషన్ అభివృద్ధికి సీఎం చొరవ తీసుకున్నారన్నారు కడియం. 148 కోట్లు దేవాదుల ఉప కాల్వల కోసం నిధులు ఇచ్చారన్నారు. దీనివల్ల చివరి ఆయకట్టు వరకు గోదావరి నీళ్లు వెళ్తున్నాయని వివరించారు. తొలిసారి అనేక చెరువులు నింపుకున్నామని సవరించిన 1015 కోట్లతో ప్యాకేజీ 6తో రిజర్వాయర్లు, చెరువులు నింపనున్నామన్నారు. గోదావరి జలాలతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీళ్లు ఇస్తామన్నారు. ఇదంతా కాంగ్రెస్ వల్ల సాధ్యమైందని తెలిపారు. స్టేషన్ ను ఎడ్యుకేషన్ హబ్ చేయాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరైందని కడియం తెలిపారు.

## అస్తవ్యస్తమైన జనజీవనం

మొదటిపేజీ తరువాయి..

నిర్వహణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌లు వస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ మండలం గూడూరు వద్ద చిన్నేటి వాగులో వరద ఉప్పొంగి ప్రవహిస్తున్న సంఘటనలో ఒక యువకుడు కొట్టుకుపోయాడు. భారీ వర్షాల కారణంగా వాగులో వరద పెరిగి, లెవెల్ బ్రిడ్జి పైకి నీరు చేరింది. ఈ బ్రిడ్జిని దాటుతున్న సమయంలో యువకుడు వరద నీటిలో కొట్టుకుపోయాడు. ఈ ఘటన తీవ్రమైన ప్రమాదాన్ని హెచ్చరిస్తుంది. వాగుల ద్వారా ప్రయాణించే ముందు వాటి నీటిమట్టం గురించి జాగ్రత్త వహించాలని అధికారులు సూచిస్తున్నారు. యువకుడిని రక్షించేందుకు సహాయక చర్యలు చేపట్టడం జరుగుతోంది.

కాగా ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మూడ్రోజులపాటు ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఇవాళ నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం నిజామాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, నాగర్ కర్నూల్ ఈ నాలుగు జిల్లాలకూ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణ నుంచి నైరుతి రుతుపవనాల ఉపసంహరణ అక్టోబర్ మొదటి వారంలో ఉంటుందని తెలిపింది. ఇటీవల హైదరాబాద్ మహానగరంలో ఆకస్మికంగా మేఘాలు గర్జిస్తుండటంతో కుండపోత వానలు పెరిగాయి. రహదారులు కాలువలుగా, కాలనీలు చెరువుల మాదిరి తలపిస్తున్నాయి. లోతట్టులో ఉన్న ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# ఎవరికి దక్కేనో..!?


### అదిలాబాద్ డిసిసి అధ్యక్షుడి నియామకం కోసం కసరత్తు



అడుగులు వేస్తున్న టిపిసిసి

అదిలాబాద్ డిసిసి అధ్యక్ష పద వికి లైన్ క్లియర్

- త్వరలో ప్రకటించే అవకాశం
- అందుకే పాత కాపులను మళ్లీ చేర్చుకున్న అధిష్టానం
- తెరపైకి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



**అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడి నియామకం కోసం ఆ పార్టీ అధిష్టానం కసర త్తు చేస్తోంది. ఇందుకు పార్టీ లో ఉన్న అడ్డంకులు తొలగించు కొని లైన్ క్లియర్ చేసింది. గత కొంత కాలం నుంచి జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్ష పదవిని పెం డింగ్ లో పెట్టింది. డిసిసి అధ్య క్ష పదవికి సరి అయిన అభ్యర్థి లేకపోవడం వల్ల ఇంతకాలం అధిష్టానం పెండింగ్ లో పెట్టిం ది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అ న్ని జిల్లాలకు డిసీసీ పదవులు భర్తీ చేసినప్పటికీ కేవలం ఆది లాబాద్ డిసిసి ని భర్తీ చేయ కుండా పెండింగ్ లో ఉంచింది. అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ ఏర్పడడం తో భర్తీ కి జాప్యం ఏర్పడినట్లు తెలుస్తోంది. మొ దట బీసీలకు లేదా మైనారి టీ లకు ఇవ్వాలని ఆ పార్టీ యో చించింది.**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 19, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ తెలం గాణ రాష్ట్రంలో బీసీలకు అధిక ప్రాధాన్యతనిస్తున్న తరుణంలో అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమి టీ అధ్యక్ష పదవిని సైతం బీసీ లకు ఇవ్వాలనే యోచన లో ఉ న్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జి ల్లాలో మంచిర్యాల, నిర్మల్, ఆ సిఫాబాద్ జిల్లాలకు జిల్లా కాం గ్రెస్ కమిటీ అధ్యక్ష పదవులను గతంలోని భర్తీ చేసింది. ఆది లాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని సైతం భర్తీ చే సేందుకు పలుమార్లు ప్రయ త్నించి చివరికి దానిని వాయి దా వేస్తూ వచ్చింది. జిల్లా కాం గ్రెస్ కమిటీకి అధ్యక్ష పదవి కో సం గతంలో అనేక మంది సీని యర్లు పోటాపోటీగా ప్రయ త్నించారు. ఇంకా ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఈ డిసిసి అధ్యక్ష పదవిని దక్కించు కు నేందుకు ఆదిలాబాద్ కు చెంది న తెలంగాణ కిసాన్ సెల్ ప్రధా న కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మొదటి వరుసలో ఉన్నా రు. ఆ తర్వాతే గత అసెంబ్లీ ఎ న్నికల ముందే కాంగ్రెస్ పార్టీలో చేరిన కంది శ్రీనివాసరెడ్డి కూడా రెండవ వరుసలో నిలిచారు. వీ రిద్దరి మధ్య డిసిసి అధ్యక్ష పద వి కోసం పోటాపోటీ ఏర్పడిం ది. గతంలో ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీ పాదాస్ మున్షి ఆదిలాబాద్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశా నికి వచ్చిన నేపథ్యంలో డిసిసి అధ్యక్ష పదవి పై కసరత్తు చేశా రు. అయితే సరియైన అభ్యర్థి లేకపోవడం వల్ల అధ్యక్ష పదవి నియామకం వాయిదా వేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కొందరు సీనియర్ నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కు పాల్పడ్డారనే నేపంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అసెం బ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసి న కాంగ్రెస్ పార్టీ మధ్యలో వారి ని పార్టీలో మళ్లీ చేర్చుకునే ప్ర యత్నం జరిగినప్పటికీ వారి చే రికను కొందరు వ్యతిరేకించడం వల్ల తిరిగి వారి చేరిక వాయి దా వేశారు.అప్పటి నుంచి డిసి సి అధ్యక్ష పదవి కోసం జిల్లాలో ఆ పార్టీకి అభ్యర్థి కరువయ్యా డు. ఉమ్మడి జిల్లాలోని నిర్మల్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు డిసిసి అధ్యక్ష పదవుల భర్తీ పూర్తి చే సినప్పటికీ అదిలాబాద్ డిసిసి ని మాత్రం పెండింగ్ లో పెట్టా రు. ప్రస్తుతం నిర్మల్ కు శ్రీహరి రావు జిల్లా అధ్యక్షునిగా కొన సాగుతుండగా, మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సతీమణి కొక్కిరాల సురేఖ కొనసాగుతు న్నారు. కొమురం భీమ్ ఆసి ఫాబాద్ జిల్లా అధ్యక్షునిగా ఎ మ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సో దరుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు కొనసాగుతున్నారు. ఈ ముగ్గురు కూడా ఒకే వెల్మ సా మాజిక వర్గానికి చెందినవారు కావడం వల్ల ఆదిలాబాద్ ను బీసీలకు లేదా మైనారిటీలకు కేటాయించాలన్నది పార్టీ అధి ష్టాన నిర్ణయం. ఆదిలాబాద్ డిసిసి పదవి కోసం రెడ్డి సామా జిక వర్గానికి చెందిన కంది శ్రీని వాసరెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గోక గణేష్ రెడ్డి తదితరు లు తీవ్ర ప్రయత్నాలుజరిపారు. నిత్యం కార్యకర్తలతో నాయకు లతో కలిసి మెలిసి ఉంటూ పా ర్టీని ముందుకు తీసుకెళుతున్న సీనియర్ నాయకుడు బోరం చు శ్రీకాంత్ రెడ్డి వైపు మొదట్లో పార్టీ అధిష్టానం మొగ్గు చూపిం ది. అయితే కొందరు అడ్డుకోవ డంతో అది వాయిదా పడింది. అయితే మధ్యలో జిల్లా అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గా నికి చెందిన సీనియర్ నాయ కుడు భజార్ హత్నూర్ మండ ల జెడ్పిటిసి సభ్యుడు మల్లె పూల నర్సయ్యను నియమిం చే అవకాశాలు కనిపించాయి. కానీ కొందరు పార్టీలోని నాయ కులు వ్యతి రేకించడం వల్ల ఆ యన నియామకం వాయిదా పడింది. మొదట్లో డిసిసి అధ్య క్ష పదవిని ఇస్తామని నిర్ణయిం చిన అధిష్టానం చివరికి ఆయ నకు జిల్లా గ్రంథాలయ సంస్థ చై ర్మన్ పదవిని అంటగట్టింది. ఆ తర్వాత ఆదిలాబాద్ డిసిసి అ ధ్యక్ష పదవిని గిరిజనులకు ఇ వ్వాలని అధిష్టానం నిశ్చయిం చింది. జిల్లా కాంగ్రెస్ పార్టీలో గి రిజనులు అంతగా సీనియర్ నాయకులు లేకపోవడం వల్ల గిరిజనులకు ఇవ్వ లేకపోయిం ది. ప్రస్తుతం ఉన్న గిరిజన నేతలు అంతా ఇటీవలే కాంగ్రె స్ పార్టీలో చేరిన వారే.ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ సోయం బాపూరావు కు లేదా గత పార్లమెంటు ఎన్నిక ల్లో ఓటమి చవిచూసిన సుగు ణక్క కు డిసిసి పదవి ఇవ్వాల ని అప్పట్లో అధిష్టానం యోచిం చింది.అయితే వారికి ఇస్తే వ్య తిరేకత వచ్చే అవకాశాలు ఉ న్నాయని భావించి తిరిగి ఆ ప దవిని భర్తీ చేయడంలో వా యి దా వేసుకుంది. అయితే ప్రస్తు తం జిల్లా అధ్యక్ష పదవి కోసం సరైన అభ్యర్థి లేకపోవడం వల్ల ఆ పార్టీ ఇంతకాలం క సరత్తు ను జరిపింది. మైనార్టీ నుంచి లేదా బిసి సామాజిక వర్గానికి డిసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానం ని ర్ణయించిన ట్లు తెలుస్తోంది. త్వరలో అది లాబాద్ డిసిసి పదవిని భర్తీ చేసే యోచనలో అధిష్టానం నిమగ్నమై ఉన్నట్లు స్పష్టమ వుతుంది. తెలంగాణ రాష్ట్ర ఇ న్చార్జిగా మీనాక్షి నటరాజన్ వ చ్చిన అనంతరం రాష్ట్రంలో నా మినేటెడ్ పదవులతో పాటు పార్టీ సంస్థాగత పదవులను సై తం భర్తీ చేయడంలో వేగం పెరి గింది. కొత్తగా టిపిసిసి అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గాని కి చెందిన మహేష్ గౌడ్ కు కే టాయించి సంస్థాగత పదవు లు అన్నింటిని భర్తీ చేయడం లో నిమగ్న మైంది. స్థానిక సం స్థలు, గ్రామ పంచాయతీ ఎన్ని కలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ లోపే భర్తీ చేసే యువచన లో అధిష్టానం ఉన్నట్టు తెలు స్తోంది. అదిలాబాద్ డిసిసి అధ్యక్ష పదవి ఇంతకాలం ఖా ళీగా ఉండడం పట్ల పార్టీ కార్య కర్తలు, నాయకులు తీవ్ర నిరాశ నిస్పృహాలను వ్యక్తం చేస్తు న్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉ న్న అన్ని జిల్లాల డిసిసి అధ్యక్ష పదవులని భర్తీ చేసిన తర్వాత నే స్థానిక సంస్థల ఎన్నికలకు వెల్లాలని అధిష్టానం నిర్ణయిం చినట్లు తెలుస్తోంది. ఆదిలాబా ద్ తో పాటు నిర్మల్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జెడ్పి చైర్మన్ పదవుల పై పార్టీ అధిష్టానం దృష్టి సారించినట్లు స్పష్టమవుతుంది. ఉమ్మడి జిల్లాలోని అన్ని జడ్పి స్థానాల ను దక్కించుకునే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోం ది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉ మ్మడి పశ్చిమ జిల్లాలో కేవలం ఒకే ఒక ఎమ్మెల్యే స్థానంను ద క్కించుకుంది. అయితే ఈసారి స్థానిక సంస్థలపై అధిష్టానం గు రిపెట్టింది. ఇందులో భాగంగానే గ తంలో పార్టీ నుంచి వెళ్లిన వారందరినీ తిరిగి పార్టీలో చే ర్చు కుంటుంది. అందరినీ సమ న్వయపరిచి డిసిసి అధ్యక్ష పదవిని నియామకం చేయ డంలో నిమగ్నం ఉన్నట్లు తెలు స్తోంది. ఈ మేరకు సీనియర్ నాయకుడైన కార్యకర్తలతో నా యకులతో కలిసిమెలిసి పార్టీ కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళుతున్న బో రంచు శ్రీకాంత్ రెడ్డి వైపు మొగ్గు చూ పుతున్నట్లు తెలుస్తోంది. ఇటీ వల పార్టీలో చేర్చుకున్న వారిని కూడా మెప్పించి నట్లు తెలు స్తోంది. వారి అభిప్రాయం కూ డా తీసుకున్నట్లు సమాచారం.

# సాయుధ పోరాట విరమణ ఆలోచనే లేదు!



మొదటిపేజీ తరువాయి..

పార్టీ తేల్చి చెప్పింది. "దేశంలోని ఏ పార్టీ అయినా ఇటువంటి నిర్ణయాలను ఇంటర్నెట్ ద్వారా బహిరంగ చర్చకు పెట్టి పరిష్కరించాలని చూస్తారా." అని జగన్ ప్రశ్నించారు. అటువంటిది, రహస్య పార్టీ, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన పార్టీ, తీవ్రమైన యుద్ధ చర్యలు అమలు అవుతున్న వేళ మంచిగా ఆలోచించేవారు ఇలా చేయరని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యపై పార్టీలోపై స్థాయి నుంచి కింది స్థాయి వరకు అందరూ తీవ్రంగానే ఆలోచిస్తున్నారని, అనవసరంగా నష్టపోవాలని ఎవరూ అనుకోవడం లేదని పార్టీ తెలిపింది. అయితే, ఈ సమస్యకు పరిష్కారం బహిరంగ ప్రకటనలతో అయ్యేది కాదని, భయంకరమైన దమనకాండలో ఇటువంటి నష్టాలు సహజంగానే జరుగుతాయని అర్థం చేసుకోవాలని సూచించింది. కామ్రేడ్ సోను ప్రకటన పార్టీ అధికారిక ప్రకటన కాదని, విప్లవ శిబిరం, మిగిలిన రాజకీయ పార్టీలు దీనిని అధికారిక ప్రకటనగా గుర్తించాల్సిన అవసరం లేదని, దీనితో గందరగోళ పడాల్సిన అవసరం లేదని అధికార ప్రతినిధి తేల్చిచెప్పారు. 2024లో పొలిట్ బ్యూరో విడుదల చేసిన సర్క్యులర్‌ను అమలు జరపటమే తక్షణ కర్తవ్యం అన్నారు. ఫాసిస్ట్ బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను మరింత తీవ్రతరం చేయాలి అని పార్టీ తన శ్రేణులకు, విప్లవ అభిమానులకు పిలుపునిచ్చింది. కాగా.. గత కొన్నేళ్లుగా దేశంలోని మావోయిస్టు విప్లవోద్యమ శిబిరాన్ని కకావికలం చేస్తున్నాయి. ఇప్పుడు ఆ శిబిరమే చీలిపోయిందన్న వాదన బలంగా వినిపించే ఘటన చోటు చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు మావోయిస్ట్ పార్టీని 2026 మార్చి నాటికి సమూలంగా నిర్మూలిస్తామని బహిరంగంగా ప్రకటిస్తోంది. ఆ దిశగానే నిర్మూలన చర్యలు తీవ్రతరం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో పార్టీ కేంద్ర కమిటీ కీలక నాయకుడు 'సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నట్లు' ప్రకటించడం విప్లవ శిబిరంలో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది. ఈ ప్రకటనపై మావోయిస్ట్ పార్టీ అధికార ప్రతినిధి 'జగన్' తీవ్ర అభ్యంతరం తెలుపుతూ, అది పార్టీ నిర్ణయం కాదని, ఈ పద్ధతి ఉద్యమానికి నష్టం కలిగిస్తుందని ఒక ప్రత్యేక పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు. పార్టీ ముఖ్య నాయకత్వంపై యుద్ధ దాడులు తీవ్రంగా కొనసాగుతున్న ఈ క్లిష్ట సమయంలో వచ్చిన ఈ తాజా ప్రకటన పార్టీలో అంతర్గత విబేధాలు, ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో తెలియజేస్తోంది.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విప్లవోద్యమ నిర్మూలనకు చాలా ఏళ్ల నుంచి పథకాలు రచిస్తోంది. 'కగార' అనే పేరుతో భారీ స్థాయి యుద్ధ చర్యలను అమలు చేస్తోంది. ఈ చర్యల లక్ష్యం కేవలం క్యాడర్ మాత్రమే కాదు, నాయకత్వాన్ని, సహకరించే ప్రజలను కూడా నిర్మూలించడమేనని మావోయిస్టులు ఆరోపిస్తోంది.ఈ ఆపరేషన్ ఫలితంగా మావోయిస్టు పార్టీకి తీరని నష్టం వాటిల్లింది. మే 21న జరిగిన దాడిలో ఏకంగా పార్టీ ప్రధాన కార్యదర్శితో సహా 28 మంది కామ్రేడ్స్ చనిపోయారు. అంతేకాకుండా, జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జరిగిన ఘటనలలో కేంద్ర కమిటీ సభ్యులు ఉదయ్ అలియాస్ గజరల్ రవి, మోడెం బాలకృష్ణ, పరేవశ సోరెన్ కూడా మృతి చెందారు. రాష్ట్ర కమిటీ సభ్యులు గౌతమ్, భాస్కర్, అరుణ, జగన్ అలియాస్ పండన్న, పండు అలియాస్ చంద్రహాస్ వంటివారు కూడా కన్నుమూశారు. ఈ భయంకరమైన దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో, కొంతమంది రాష్ట్ర కమిటీ సభ్యులు, కింది స్థాయి కమిటీ సభ్యులు అనారోగ్య సమస్యల రీత్యా పార్టీ అనుమతితోనే సరెండర్ అయ్యారని ప్రస్తుతం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు జగన్. విప్లవ శిబిరంపై జరుగుతున్న యుద్ధ చర్యలను ఆపాలని దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు, ప్రజలు, మేధావులు, సంఘాలు, ప్రముఖులు విజ్ఞప్తులు చేశారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోనూ 'కగార' యుద్ధ కాండను నిలుపుదల చేయాలని ఒత్తిడి చేస్తున్నారు.2025 మార్చిలో కొంతమంది ప్రజాస్వామిక మేధావులు 'పీస్ డైలాగ్ కమిటీ'గా ఏర్పడి, ప్రభుత్వానికి, మావోయిస్ట్ పార్టీకి మధ్య శాంతి చర్చలు జరగాలని ప్రతిపాదన చేశారు. దీనికి జవాబుగా కేంద్ర కమిటీ స్పందిస్తూ కూంబింగ్‌లు, హత్యకాండను ఆపాలని, కొత్త క్యాంపుల నిర్మాణం నిలుపుదల చేసి శాంతియుత వాతావరణంలోనే చర్చలు జరపాలని స్పష్టంగా ప్రకటించింది. అని లేఖలో పేర్కొన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌లను పట్టించుకోకుండా, ఎటువంటి సడలింపులూ లేకుండా యుద్ధ చర్యలను కొనసాగిస్తూనే ఉంది. బీజేపీ నాయకులు అయితే, తాము మావోయిస్టులతో చర్చించేది లేదని, ఆయుధాలు విడిచిపెట్టి సరెండర్ కావాలని పదే పదే ప్రకటిస్తున్నారని జగన్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఫాసిస్ట్ భావజాలంతో, రాజ్యాంగ వ్యతిరేకంగా, చట్ట వ్యతిరేకంగా నిర్మూలన కార్యక్రమాన్ని కొనసాగించి తీరుతామని బీజేపీ నాయకత్వం ప్రకటిస్తోందని ఆరోపించారు. ఈ ప్రతికూల వాతావరణంలోనే, కీలకమైన అంతర్గత సంక్షోభం తెరపైకి వచ్చింది. కేంద్ర కమిటీ సభ్యుడైన కామ్రేడ్ సోను, సాయుధ పోరాటాన్ని విరమిస్తున్నామని ప్రకటిస్తూ, తమ అభిప్రాయాలను తెలుసుకోవడానికి నెల రోజులు సమయం ఇవ్వాలని కోరారు. సుదీర్ఘంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ అభిప్రాయాలను తాను ఇచ్చిన ఇమెయిల్ అడ్రస్‌కు పంపాలని ఆయన కోరారు. ఇది సరైన పద్ధతి కాదని అని లేఖలో అభ్యంతరం వ్యక్తం చేశారు జగన్.

## షూటింగ్‌లో ఎన్టీఆర్‌కు స్వల్ప గాయం

మొదటిపేజీ తరువాయి..

**సోషల్‌మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టిఆర్ ఓ సినిమా**



**చేస్తున్నారు. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే -టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.**

## త్వరలో టూరిజం కాన్‌క్లేవ్

మొదటిపేజీ తరువాయి..

టూరిజం ఫెయిర్ 2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రి. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి జూపల్లి కృష్ణారావు.

కొత్త పర్యాటక విధానం ఉపాధి, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలకు కాంక్లేవ్ దోహదం చేయనుందని తెలిపారు. టూరిజం రంగంలో పెట్టు-బడులు పెట్టాలని సూచించారు. పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం పూర్తి మద్దతు ఇస్తోందని వెల్లడించారు. ప్రపంచ స్థాయి పర్యాటకానికి కావాల్సిన వనరులన్నీ తెలంగాణలోనే ఉన్నాయని వివరించారు. తెలంగాణ పర్యాటకానికి తగిన స్థాయిలో ప్రచారం లభించలేదని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు.

ఎగ్జిబిటర్లు, ట్రావెల్ , హాస్పిటాలిటీ-రంగంలో తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పిలుపునిచ్చారు.



దశదినకర్మ

కీ॥శే॥ రత్నాకరం వనజ గారు

తేదీ: 10-09-2025 బుధవారము నాడు స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.

కావున తేదీ: 20-09-2025 శనివారం నాడు మధ్యాహ్నం 12 గం॥ లకు

పెద్దకర్మ

మా నివాసగృహము

5-24-861, చంద్రగిరి నగర్, గాజులరామారం నందు

జరుపబడును అని తెలియజేయడమైనది కావున తామెల్లరూ విచ్చేసి

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చ గలరని మనవి.

ఇట్లు:

కుటుంబ సభ్యులు

కీ॥శే॥ రత్నాకరం వనజ గారు

మరణం: 10-09-2025

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967